పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక




కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 గురువారం 10- 09 - 2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వేల : 04

# ఫాంహౌస్ పరిసరాల్లో హైటెన్షన్

- అసెంబ్లీ నుంచి కేసీఆర్ ఫాంహౌస్ కు బయల్దేరిన కేటీఆర్, హరీశ్ రావు..
- కేసీఆర్ ఫాంహౌస్ ముట్టడికి కాంగ్రెస్ ఎస్సీ విభాగం పిలుపు
- కాంగ్రెస్ వాహనాలపై బీఆర్ఎస్ కార్యకర్తల రాళ్ల దాడి
- రోడ్డుపైనే తోపులాటకు దిగిన ఇరు వర్గాలు



2లో

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యల దుమారం ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్ వద్ద దాడులు, ప్రతిదాడులకు దారితీసింది. ఓవైపు

## మహిళల ముందు హరీశ్ రావు బట్టలు విప్పుతారా?

- దళిత వర్గానికి చెందిన స్పీకర్ కు గౌరవం ఇవ్వడం లేదన్న సీతక్క
- సబితను తోసింది ఎవరో విజువల్స్ చూస్తే తెలుస్తుందన్న మంత్రి
- మహిళా పోలీసు అధికారులపై బీఆర్ఎస్ నేతలు దుర్భాషలాడిన దృశ్యాలు రికార్డయ్యాయని వెల్లడి



శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అత్యంత హేయమైన, - మిగతా 2 లో

## కేసీఆర్‌ను చంపే కుట్ర జరుగుతోంది' కేటీఆర్ సంచలన ఆరోపణలు



- కాంగ్రెస్ చేపట్టిన ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి కార్యక్రమంపై కేటీఆర్ ధ్వజం
- కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని విమర్శ
- ప్రభుత్వంపై డైవర్షన్ రాజకీయాల ఆరోపణ
- అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్
- దళిత, గిరిజన హామీలు అమలు చేయాలని డిమాండ్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ శ్రేణులు కుట్రపూరితంగా హత్యాయత్నం చేశాయని - మిగతా 2 లో

## చంద్రబాబు అరెస్ట్‌కు మూడేళ్లు రేపు 'నిజం గెలిచింది'

కార్యక్రమానికి పిలుపునిచ్చిన నారా లోకేశ్



- రేపు 53 దీపాలు వెలిగించండి.. టీడీపీ శ్రేణులకు లోకేశ్ కీలక సందేశం
- పార్టీ, పర్సనల్, ప్రభుత్వం అనే మూడు 'పీ'ల సూత్రాన్ని నేతలు పాటించాలని దిశానిర్దేశం
- కార్యకర్తల పోరాటాలు, త్యాగాల వల్లే టీడీపీ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్య
- వైసీపీ దుష్ప్రచారాలను ఐక్యంగా తిప్పికొట్టాలని శ్రేణులకు సూచన
- ఇది టీడీపీ 3.0 వెర్షన్.. అహంకారం వీడి సేవ చేయాలని నేతలకు హితవు

టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుకు - మిగతా 2 లో

## ఎల్‌నినో స్పీడ్ బ్రేకర్ లాగా వచ్చింది



- చంద్రబాబు నాయకత్వంలో ఎదుర్కొంటాం: మంత్రి అచ్చెన్నాయుడు
- ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో 56 శాతం వర్షపాతం లోటు
- విపత్కర పరిస్థితుల్లో చంద్రబాబు సమర్థవంతమైన నాయకత్వం అందిస్తున్నారన్న అచ్చెన్న
- రైతులను గొడ్డలి పార్టీ నేతలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణ
- కూటమి ప్రభుత్వం 46 లక్షల మంది రైతులకు పంటల బీమా కల్పించిందని వెల్లడి

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా - మిగతా 2 లో

# వాట్సప్ గవర్నెన్స్, డిజిటల్ సేవలు



2లో

ప్రభుత్వ, పరిపాలన సేవలను ప్రజలకు మరింత సమర్థంగా అందించడంపై దృష్టి సారించాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ ఎమ్మెల్యేలు, నేతలకు పిలుపునిచ్చారు.

- పాలనలో బెస్ట్ ప్రాక్టీసెస్ పాటించాలి: ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేయాలని సీఎం ఆదేశం
- ఎమ్మార్పీ కంటే ఎక్కువకు మద్యం అమ్మితే కఠిన చర్యలని హెచ్చరిక
- ఫేక్ ప్రచారాన్ని వాస్తవాలతో సమర్థంగా తిప్పికొట్టాలని నేతలకు సూచన
- 175 నియోజకవర్గాల్లో రూ.20,400 కోట్ల విలువైన పనులకు ఆమోదం
- టెక్నాలజీ సాయంతో ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

# ఇరాన్‌తో యుద్ధంలో గెలిస్తే గ్యాలన్ పెట్రోల్ 2 డాలర్లకే

- ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా గెలిస్తే చమురు ధరలు పడిపోతాయన్న ట్రంప్
- గ్యాలన్ పెట్రోల్ ధర 2 డాలర్ల కంటే తక్కువకు వస్తుందని జోస్యం
- ట్రూత్ సోషల్ వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించిన అధ్యక్షుడు
- ఇరాన్ ఇంధన వనరులపై దాడి చేస్తే చూస్తూ ఊరుకోబోమని ఇరాన్ హెచ్చరిక
- ప్రస్తుతం అమెరికాలో గ్యాలన్ పెట్రోల్ ధర 4.15 డాలర్లుగా ఉంది



ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో అమెరికా గెలిస్తే చమురు ధరలు భారీగా పడిపోతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గ్యాసోలిన్ ధర గ్యాలన్‌కు 2 డాలర్ల కంటే తక్కువకు చేరుకుంటుందని ఆయన జోస్యం చెప్పారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఇరాన్‌తో యుద్ధంలో మనం గెలిచినప్పుడు, - మిగతా 2 లో

## నా కొడుకుని చూసి చాలా గర్విస్తున్నా



- మహిళల గౌరవంపై విజయ్ తీసుకున్న నిర్ణయాలు సంతోషాన్ని ఇచ్చాయన్న చంద్రశేఖర్
- ప్రతిపక్షాల విమర్శలను విజయ్ తిప్పికొట్టిన తీరు సంతోషాన్ని ఇచ్చిందని వెల్లడి

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ చుట్టూ తిరుగుతున్న రాజకీయ, వ్యక్తిగత వివాదాల వేళ విజయ్ తండ్రి, సీనియర్ దర్శకుడు - మిగతా 2 లో

# నా వడోదరా అద్భుతం ప్రధాని మోదీ భావోద్వేగం

- వడోదరా ప్రజలు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రధాని ప్రశంసలు
- స్వచ్ఛతను పండగల స్ఫూర్తితో కొనసాగించాలని ప్రజలకు పిలుపు
- వడోదరాను మళ్లీ అపరిశుభ్రం కానివ్వబోమని సంకల్పం తీసుకోవాలన్న మోదీ
- పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం
- మోదీ కార్యక్రమానికి బుక్‌మైషో ద్వారా రిజిస్ట్రేషన్లు.. గంటలోనే సీట్లు ఫుల్



2లో

గుజరాత్‌లోని వడోదరా నగరవాసులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం

## ఇజ్రాయెల్ సెటిల్‌మెంట్లపై యూకే కఠిన చర్యలు.. వాణిజ్యంపై నిషేధం

- వెస్ట్ బ్యాంక్‌లోని ఇజ్రాయెల్ సెటిల్‌మెంట్లపై యూకే వాణిజ్య నిషేధం
- పాలస్తీనియన్లపై జాతి నిర్మూలన జరుగుతోందన్న బ్రిటన్ విదేశాంగ మంత్రి
- యూకే నిర్ణయానికి ఫ్రాన్స్, కెనడా మద్దతు.. పలు యూరప్ దేశాలూ ఇదే బాటలో
- నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన ఇజ్రాయెల్, అమెరికా



అంతర్జాతీయ వేదికపై ఇజ్రాయెల్‌కు భారీ దౌత్యపరమైన ఎదురుదెబ్బ తగిలింది. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని ఇజ్రాయెల్ సెటిల్‌మెంట్లతో వాణిజ్య సంబంధాలపై బ్రిటన్ (యూకే) ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ సెటిల్‌మెంట్ల నుంచి వచ్చే అన్ని రకాల వస్తువుల దిగుమతితో పాటు ఫైనాన్సింగ్, - మిగతా 2 లో

## ట్రంప్ మూడోసారి అధ్యక్షుడయ్యే అవకాశం ఉందన్న జియాంగ్

- 2027పై జియాంగ్ జ్యూకిన్ సంచలన అంచనాలు
- ట్రంప్ మరోసారి అధికారంలోకి.. అమెరికా ముక్కలు.. 'చైనా నోస్ట్రడామస్' సంచలన జోస్యాలు
- పశ్చిమాసియాలో అమెరికా భూతల యుద్ధం చేస్తుందన్న జియాంగ్
- అమెరికాలో మళ్లీ తప్పనిసరి సైనిక సేవ రావచ్చని అంచనా
- అమెరికాలో అంతర్యుద్ధ పరిస్థితులు రావచ్చని హెచ్చరిక



భవిష్యత్తు ఎలా ఉండబోతోంది? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పే ప్రయత్నాలు ఎప్పటి నుంచో జరుగుతూనే ఉన్నాయి. అయితే కొన్ని అంచనాలు మాత్రం సోషల్ మీడియాలో ఒక్కసారిగా కలకలం రేపుతుంటాయి. - మిగతా 2 లో

# ఇజ్రాయెల్ సెటిల్‌మెంట్లపై యూకే కఠిన చర్యలు.. వాణిజ్యంపై నిషేధం

మొదటిపేజీ తరువాయి - నిర్మాణ రంగం వంటి సేవలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. బ్రిటన్ తీసుకున్న ఈ కీలక నిర్ణయానికి ఫ్రాన్స్, కెనడా సైతం మద్దతు ప్రకటించడమే కాకుండా, తాము కూడా ఈ నిషేధంలో భాగస్వామ్యం పంచుకోనున్నట్లు వెల్లడించాయి. వెస్ట్ బ్యాంక్‌లోని పలు ప్రాంతాల్లో 'సెటిలర్ టెర్రరిస్టులు' పాలస్తీనియన్లపై జాతి నిర్మూలనకు పాల్పడుతున్నారని బ్రిటన్ విదేశాంగ మంత్రి ఎడ్ మిలిబాండ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాలస్తీనా ప్రజల ఇళ్లను కూల్చివేయడం, రహదారులు, మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడం వంటి చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయ సమాజం కళ్లముందే పాలస్తీనాలో జరుగుతున్న ఈ పరిణామాల పట్ల తాను సిగ్గుపడుతున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రధాని ఆండీ బర్న్‌హమ్ నేతృత్వంలోని లేబర్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇజ్రాయెల్ విషయంలో యూకే తన విదేశాంగ విధానంలో తీసుకొచ్చిన అతిపెద్ద మార్పుగా దీనిని విశ్లేషకులు భావిస్తున్నారు. గత ఏడాది బ్రిటన్ ప్రభుత్వం పాలస్తీనాను ఒక స్వతంత్ర దేశంగా గుర్తించిన విషయం ఈ సందర్భంగా గమనార్హం. బ్రిటన్ నిర్ణయంపై ఇజ్రాయెల్, అమెరికా దేశాలు తీవ్రంగా స్పందించాయి. ఇది 'తీవ్రమైన తప్పుడు అంచనా' అని, తమ ప్రజాస్వామ్య ప్రక్రియలో జోక్యం చేసుకోవడమేనని ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ మండిపడ్డారు. "బ్రిటన్ మాకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే, మేము కూడా బ్రిటన్‌కు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ హెచ్చరించారు. ఇజ్రాయెల్‌లోని అమెరికా రాయబారి మైక్ హకబీ ఈ చర్యను 'యూదు ప్రజలపై చూపిస్తున్న వివక్ష'గా అభివర్ణించారు. దీనికి ప్రతిగా అమెరికా నుంచి ప్రతీకార చర్యలు ఉండవచ్చని ఆయన సంకేతాలిచ్చారు. ఈ ఉద్రిక్త పరిణామాల నేపథ్యంలో, బ్రిటన్ ప్రధాని ఆండీ బర్న్‌హామ్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సోమవారం ఫోన్లో మాట్లాడినట్లు ప్రధాని కార్యాలయం తెలిపింది.

## ఇరాన్‌తో యుద్ధంలో గెలిస్తే గ్యాలన్ పెట్రోల్ 2 డాలర్లకే

మొదటిపేజీ తరువాయి - మిగతావన్నీ పడిపోతున్నట్లే చమురు ధరలు కూడా వేగంగా పడిపోతాయి. మొదట గ్యాలన్ ధర మూడు డాలర్లకు, ఆ తర్వాత రెండు డాలర్ల కంటే తక్కువకు చేరుకుంటుంది. ఇదంతా చాలా వేగంగా జరిగిపోతుంది. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని తయారు చేయలేదు. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (ఎంఏజీఏ)!" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికాలో గ్యాసోలిన్ సగటు ధర గ్యాలన్‌కు సుమారు 4.15 డాలర్లుగా ఉంది. లేబర్ డే సమయంలో ఇది రికార్డు స్థాయి కావడం గమనార్హం. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్‌కు 97 డాలర్ల వద్ద, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) 92 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ కూడా ఘాటుగా స్పందించింది. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘాలిబాఫ్ మాట్లాడుతూ.. తమ దేశ ఇంధన వనరులపై దాడి చేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఇరాన్ ఆయిల్, గ్యాస్ ఉత్పత్తి వ్యవస్థలు బహిరంగంగానే ఉన్నాయని, అయితే అమెరికా ఆస్తులు కూడా అదే విధమైన బలహీనతను పంచుకుంటాయని ఆయన గుర్తుచేశారు. గతంలో ఇరాన్ ఆయిల్ ట్యాంకర్ల విషయంలో అమెరికా చేసిన వ్యాఖ్యలను, దానికి తాము ఇచ్చిన సమాధానాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇదిలా ఉంటే.. ఇరాన్‌కు చెందిన నౌకలపై దాడులకు సంబంధించి అమెరికా సెంట్రల్ కమాండ్ (జజుచీజూవీ) అధికారులు చర్చలు జరుపుతున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. అయితే, ఈ వివాదం ఎప్పుడు ముగుస్తుందో, ప్రపంచ ఇంధన మార్కెట్లపై దాని ప్రభావం కచ్చితంగా ఎలా ఉంటుందో అనే దానిపై ట్రంప్ వ్యాఖ్యలు మినహా స్వతంత్రంగా ఎలాంటి ధ్రువీకరణ లేదు.

# నా కొడుకుని చూసి చాలా గర్విస్తున్నా

మొదటిపేజీ తరువాయి - ఎస్.ఏ. చంద్రశేఖర్ చేసిన తాజా వ్యాఖ్యలు సినీ, రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఇటీవల జరిగిన పలు రాజకీయ పరిణామాలు, అసెంబ్లీ వ్యాఖ్యల అనంతరం మాట్లాడిన ఆయన... తన కొడుకుని చూసి తాను ఎంతో గర్వపడుతున్నాను అంటూ కుమారుడికి పూర్తి మద్దతుగా సంచలన ప్రకటన చేశారు. గతంలో విజయ్‌తో ఉన్న విభేదాలు, వ్యక్తిగత వివాదాల వల్ల దూరంగా ఉంటున్నారనే ప్రచారానికి చెక్ పెడుతూ, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆయన విజయ్ వైఖరిని గట్టిగా సమర్థించారు. మహిళల గౌరవం, రాజకీయ మర్యాదలపై సభలో విజయ్ తీసుకున్న స్పష్టమైన నిర్ణయాలు, ప్రతిపక్ష విమర్శలను తిప్పికొట్టిన తీరు పట్ల ఒక తండ్రిగా తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. తమ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థి పార్టీలు చేస్తున్న చవకబారు ఆరోపణలను ప్రజలు నమ్మరని, కొడుకు విజయాన్ని, పట్టుదలను చూసి గర్విస్తున్నానని ఎస్.ఏ. చంద్రశేఖర్ స్పష్టం చేశారు. తండ్రి నుంచి వచ్చిన ఈ బహిరంగ మద్దతుతో టీవీకే వర్గాలు, విజయ్ అభిమానుల్లో సరికొత్త ఉత్సాహం నిండింది.

# కేసీఆర్‌ను చంపే కుట్ర జరుగుతోంది'.. కేటీఆర్ సంచలన ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి పేరుతో కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని మండిపడ్డారు. ఫాంహౌస్‌కు వెళుతున్న తమను అరెస్ట్ చేసి బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించిన సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ నివాస ప్రాంగణం వరకు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు ఎలా అనుమతించారని కేటీఆర్ ప్రశ్నించారు. తమ సొంత ఇంటికి తాము వెళుతుంటే పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారో డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ శ్రేణుల దాడులను పట్టించుకోకుండా బీఆర్ఎస్ నేతలను మాత్రమే పోలీసులు లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. ప్రజల దృష్టిని ప్రభుత్వ వైఫల్యాల నుంచి మళ్లించేందుకే డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారని అన్నారు. "డైవర్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్ తప్ప రేవంత్‌రెడ్డికి మరో విద్య తెలియదు" అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ సమావేశాల సమయాన్ని ప్రజా సమస్యలపై ఉపయోగించాలని కేటీఆర్ సూచించారు. కేసీఆర్, బీఆర్ఎస్ నేతలను విమర్శించేందుకు సభను ఉపయోగించుకోవడం సరికాదన్నారు. ఇందుకోసం ఒక రోజు కేటాయించి.. మిగిలిన రోజుల్లో ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. దళితులపై ప్రభుత్వానికి నిజమైన ప్రేమ ఉంటే దళిత, గిరిజన డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని కేటీఆర్ కోరారు. దళితబంధు కింద ఒక్కొక్కరికి రూ.12 లక్షలు ఇస్తామని చెప్పి.. కనీసం రూ.12 పైసలు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని.. సరైన సమయం వచ్చినప్పుడు ఈ ప్రభుత్వానికి ప్రజలే సమాధానం చెబుతారని కేటీఆర్ అన్నారు.

## మహిళల ముందు హరీశ్ రావు బట్టలు విప్పుతారా?

మొదటిపేజీ తరువాయి - అనుచిత వ్యాఖ్యలు చేసి, ఇప్పుడు ఏమీ ఎరుగనట్లు తప్పించుకోవాలని చూస్తున్నారని పంచాయతీరాజ్, మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



అసెంబ్లీలో ఆమె మాట్లాడుతూ... బీఆర్ఎస్ నేతల తీరును ఎండగడుతూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. "సభలో దళిత వర్గానికి చెందిన స్పీకర్ స్థానానికి గౌరవం ఇవ్వకపోగా, గతంలో ఎప్పుడో మరణించిన ఆయన మాతృమూర్తిని ఉద్దేశించి అంత నికృష్టమైన భాష మాట్లాడటం ఏ రకమైన సంస్కారం?" అని నిలదీస్తూ కంటతడి పెట్టారు. సీతక్క ఆవేదన చూసి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూడా సభలోనే కన్నీళ్లు పెట్టుకోవడంతో వాతావరణం అత్యంత గంభీరంగా మారింది. సభలో ప్రతిపక్ష నేతల తీరుపై మండిపడ్డ సీతక్క... "సబితా ఇంద్రారెడ్డిని నిజంగా తోసింది ఎవరో విజువల్స్ చూస్తే తెలుస్తుంది. మహిళా ఎమ్మెల్యేలను ముందు పెట్టుకుని రావడం ఏంటి? హరీశ్ రావు మహిళల ముందు బట్టలు విప్పుతారా?" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. "మహిళా ప్రజాప్రతినిధులను సురక్షిత ప్రాంతానికి పంపి, ఆ తర్వాత పురుష నేతలు నిరసనకు రావడం పద్ధతి. కానీ మహిళలను అడ్డుగా పెట్టుకుని రాజకీయం చేయడం దారుణం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో ఉన్న మహిళా పోలీస్ అధికారులపై బీఆర్ఎస్ నేతలు చేయిచేసుకుని, దుర్భాషలాడిన దృశ్యాలు రికార్డయ్యాయని, చట్టాన్ని ఉల్లంఘించి పోలీసులను కొట్టిన ఎమ్మెల్యేలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చట్టసభలు దేవాలయం లాంటివని, బీఆర్ఎస్ మహిళా నేతలు ఈ విషయంలో ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. "సొంత చెల్లెలు కవితను పార్టీ నుంచి బహిష్కరించినప్పుడు లేని బాధ, హరీశ్ రావును ఏదైనా అంటే ఎందుకు వస్తోంది?" అని సీతక్క బీఆర్ఎస్ నేతలను సూటిగా ప్రశ్నించారు.

# నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం

మొదటిపేజీ తరువాయి - కురిపించారు. తన పర్యటనకు స్వాగతంగా ప్రజలందరూ ఏకమై నగరాన్ని శుభ్రం చేయడానికి చేపట్టిన 'స్వచ్ఛతతో స్వాగతం' కార్యక్రమాన్ని చూసి తన హృదయం గర్వంతో ఉప్పొంగిపోయిందని ఆయన అన్నారు. నేడు మహారాజా సయాజీరావ్ యూనివర్సిటీలో జరిగిన 'నమో 4 వికసిత్ భారత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "నిన్న నేను ఒక వీడియో చూశాను. నా వడోదరాను చూసి నా ఛాతీ గర్వంతో ఉప్పొంగిపోయింది. అద్భుతం!" అంటూ నగర ప్రజల భాగస్వామ్యాన్ని కొనియాడారు. తన పర్యటనకు ముందు నగరం మొత్తం ఒక ప్రజా ఉద్యమంలా మారి శుభ్రత కార్యక్రమాలు చేపట్టడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వడోదరాలోని ప్రతి కుటుంబంలో స్వచ్ఛతపై సరికొత్త వాతావరణాన్ని సృష్టించిందని పేర్కొన్నారు. ఈ స్వచ్ఛతా స్ఫూర్తిని రాబోయే పండుగలైన గణేశ్ చతుర్థి, నవరాత్రి, దీపావళి వరకు కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "ఈసారి గణపతి వచ్చినప్పుడు, ఆయన ఆశీస్సులన్నీ వడోదరాపైనే కురుస్తాయని నేను భావిస్తున్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని కేవలం తాత్కాలికంగా కాకుండా, శాశ్వత పౌర నిబద్ధతగా మార్చుకోవాలని సూచించారు. "ఇప్పుడు మనం ఒక సంకల్పం తీసుకుందాం. వడోదరాను మళ్లీ అపరిశుభ్రంగా మారకుండా చూసుకుందాం" అని గుజరాతీలో ప్రజలను కోరారు. ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో వెస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ (డబ్ల్యూడీఎఫ్‌సీ), కొత్త రైల్వే సేవలు, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, గృహ నిర్మాణం, నీటి సరఫరా వంటివి ఉన్నాయి. వడోదరా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, పౌరులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, ఎన్జీవోలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగంగా 20 లక్షల మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాగా, మోదీ కార్యక్రమానికి 'బుక్‌మైషో' ద్వారా ఉచిత రిజిస్ట్రేషన్లు నిర్వహించగా, గంటలోనే అందుబాటులో ఉన్న సీట్లన్నీ నిండిపోవడం, మరో 42,000 మందికి పైగా వెయిటింగ్ లిస్ట్‌లో ఉండటం విశేషం.

# ఫాంహౌస్ పరిసరాల్లో హైటెన్షన్

మొదటిపేజీ తరువాయి - అసెంబ్లీలో ఉద్రిక్తతలు కొనసాగుతుండగానే, తీవ్ర పరిణామాల సమాచారం అందుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీ సమావేశాల నుంచి నేరుగా ఎర్రవల్లి ఫాంహౌస్‌కు బయల్దేరారు. స్పీకర్ వివాదం, సభలో అసెంబ్లీ గేటు వద్ద మహిళా ప్రజాప్రతినిధులపై పోలీసుల ప్రవర్తన, అభ్యంతరకర భాషపై తదుపరి కార్యాచరణను అధినేత కేసీఆర్‌తో చర్చించి ఆయన దిశానిర్దేశం తీసుకోనున్నారు. మరోవైపు, స్పీకర్‌పై తాతా మధు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ఎస్సీ విభాగం నేతలు కేసీఆర్ ఫాంహౌస్ ముట్టడికి పిలుపునిస్తూ వెయ్యి డప్పులతో బయల్దేరడంతో పరిస్థితి దారితప్పింది. మర్కుక్ మండలం దామరకుంట వద్ద ఫాంహౌస్ వైపు వస్తున్న కాంగ్రెస్ నాయకుల కాన్వాయ్‌ను బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకోవడంతో తీవ్ర ఘర్షణ చెలరేగింది. కాంగ్రెస్ నేతల వాహనాలపై బీఆర్ఎస్ కార్యకర్తలు రాళ్ల దాడికి పాల్పడటంతో ఇరువర్గాలు రోడ్డుపైనే తీవ్ర తోపులాటకు దిగాయి. పరిస్థితి తీవ్రం కావడంతో పోలీసులు రంగంలోకి దిగి ఫాంహౌస్ పరిసర ప్రాంతాలలో ముందస్తుగా 144 సెక్షన్ విధించారు. వెంకటాపూర్, ఎర్రవల్లి శివారు దారుల్లో భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. నిరసనకారులు ఫాంహౌస్ దరిదాపుల్లోకి రాకుండా పహారా పెంచి, వందలాది మంది పోలీసులతో బందోబస్తును కట్టుదిట్టం చేశారు.



## ట్రంప్ మూడోసారి అధ్యక్షుడయ్యే

# అవకాశం ఉందన్న జియాంగ్

మొదటిపేజీ తరువాయి - ఇప్పుడు అలాంటి చర్చకు కారణమయ్యారు చైనా-కెనడాకు చెందిన విద్యావేత్త ప్రొఫెసర్ జియాంగ్ జ్యాకిన్. 'చైనా నోస్ట్రడామస్'గా పేరుగాంచిన ఆయన.. 2027లో అమెరికా ఎదుర్కొనే పరిణామాలపై చేసిన అంచనాలు ఇప్పుడు వైరల్‌గా మారాయి.

**యుద్ధంతో మొదలై.. సంక్షోభంగా మారుతుందా?**

జియాంగ్ అంచనాల ప్రకారం పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు మరింత ముదిరే అవకాశం ఉంది. వైమానిక దాడులతో సమస్య పరిష్కారం కాకపోతే అమెరికా నేరుగా భారీ స్థాయిలో భూతల యుద్ధంలోకి దిగే పరిస్థితి రావచ్చని ఆయన భావిస్తున్నారు. ఈ యుద్ధం ఏళ్ల తరబడి కొనసాగుతుందని చెబుతున్నారు.

**అమెరికాలో మళ్లీ సైనిక నియామకాలా?**

యుద్ధం సుదీర్ఘంగా సాగితే అమెరికా సైన్యంలో సిబ్బంది కొరత ఏర్పడొచ్చని జియాంగ్ అంచనా. దీంతో తప్పనిసరి సైనిక సేవకు సంబంధించిన చట్టపరమైన వ్యవస్థను 2027 నాటికి సిద్ధం చేసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. యువతను సైన్యంలోకి తీసుకునే పరిస్థితి రావచ్చని అన్నారు.

**ఐసీఈకి మరింత అధికారం?**

అమెరికాలో అంతర్గత పరిస్థితులు కూడా ఉద్రిక్తంగా మారొచ్చని ఆయన అంచనా వేశారు. ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థ ఐసీఈ అధికారాలు మరింత పెరగవచ్చని అన్నారు. ప్రధాన నగరాల్లో నేషనల్ గార్డ్ మోహరింపులు తరచుగా కనిపించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**చమురు షాక్**

హర్మూజ్ జలసంధిలో రవాణాకు అంతరాయం ఏర్పడితే దాని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉంటుందని జియాంగ్ చెబుతున్నారు. చమురు, గ్యాస్, ఎరువుల ధరలు భారీగా పెరగొచ్చని అంచనా వేశారు. సరఫరా వ్యవస్థలు దెబ్బతింటే ఆహార కొరత, ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉందన్నారు.

**అమెరికాలో 'సివిల్ వార్' పరిస్థితులా?**

ఆర్థిక ఇబ్బందులు, తప్పనిసరి సైనిక సేవపై వ్యతిరేకత, వీధుల్లో భద్రతా బలగాల మోహరింపులు కలిసి అమెరికాలో తీవ్ర అశాంతికి దారితీయొచ్చని జియాంగ్ అభిప్రాయపడ్డారు. 2027లో అంతర్యుద్ధానికి దారితీసే పరిస్థితులు ఏర్పడతాయని ఆయన పేర్కొన్నారు.

**ట్రంప్‌నకు మూడోసారి అవకాశం ఉంటుందా?**

జియాంగ్ మరో సంచలన అంచనా కూడా వెలువరించారు. డొనాల్డ్ ట్రంప్ మూడోసారి అమెరికా అధ్యక్షుడయ్యే అవకాశం ఉందని అన్నారు. ప్రస్తుత అమెరికా రాజ్యాంగంలోని 22వ సవరణ ప్రకారం ఒక వ్యక్తి రెండు పర్యాయాలకు మించి అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి వీల్లేదు. అయినప్పటికీ ట్రంప్ మూడోసారి అధికారంలోకి రావచ్చని జియాంగ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

**అమెరికా విడిపోతుందా?**

అమెరికాలో అంతర్యుద్ధం జరిగితే దేశం చిన్న చిన్న ప్రాంతాలుగా విడిపోయే పరిస్థితి రావచ్చని ఆయన మరోసారి వ్యాఖ్యానించారు. దీన్నే 'బాల్కనైజేషన్'గా పేర్కొన్నారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత అమెరికా క్రిస్టియన్ ఏఐ థియోక్రసీగా మారుతుందని కూడా ఆయన అంచనా వేశారు. ఆస్టిన్ భవిష్యత్తులో అమెరికాకు కొత్త కేంద్రంగా మారొచ్చని.. న్యూయార్క్, లాస్ ఏంజెల్స్ ప్రాధాన్యం తగ్గొచ్చని అన్నారు. అయితే ఇవన్నీ జియాంగ్ జ్యాకిన్ చేసిన అంచనాలు మాత్రమే. వాటికి కచ్చితమైన ఆధారాలు ఉన్నాయని చెప్పలేం. భవిష్యత్తులో అవే పరిణామాలు జరుగుతాయని నిర్ధారించేందుకు ప్రస్తుతం ఎలాంటి ఆధారం లేదు. అందుకే ఈ వ్యాఖ్యలను విశ్లేషణలు, అంచనాలుగానే చూడాలి.

# చంద్రబాబు అరెస్ట్‌కు మూడేళ్లు.. రేపు 'నిజం గెలిచింది'

మొదటిపేజీ తరువాయి - రేపటితో (సెప్టెంబర్ 9) మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా 'నిజం గెలిచింది' పేరిట రాష్ట్రవ్యాప్త కార్యక్రమానికి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. చంద్రబాబును 53 రోజుల పాటు అక్రమంగా జైల్లో నిర్బంధించినందుకు నిరసనగా, ఆయన నిర్దోషిగా బయటకు వచ్చినందుకు గుర్తుగా పార్టీ కార్యాలయాలు, ఇళ్లు, బూత్ స్థాయిలో 53 దీపాలు వెలిగించి, ఆ రోజును 'బ్లాక్ డే'గా పాటించాలని ఆయన శ్రేణులకు సూచించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన లీడర్‌షిప్ కాంక్లేవ్ ముగింపు సభలో లోకేశ్ ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. కార్యకర్తల పోరాటాలు, త్యాగాల పునాదులపైనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు. "ఒక తోట చంద్రయ్య, నందం సుబ్బయ్య, మంజుల వంటి కార్యకర్తలపై గత ప్రభుత్వం దాడులు చేసింది. కొందరిని హతమార్చింది. వారి త్యాగాల వల్లే మనం ఇవాళ నాయకులుగా ఉన్నాం. ఈ విషయాన్ని ఎవరూ మర్చిపోవద్దు" అని ఆయన ఉద్వేగంగా ప్రసంగించారు. నాయకులకు శిక్షణ ఇచ్చేందుకు, ప్రజలకు మరింత చేరువయ్యే వ్యూహాలపై చర్చించేందుకు ప్రతి మూడు నెలలకోసారి ఇలాంటి కాంక్లేవ్‌లు నిర్వహిస్తామని తెలిపారు.

**నేతలకు 'త్రీ-పీ' మంత్రం**

నాయకులంతా మూడు 'పీ'ల (పార్టీ, పర్సనల్, ప్రభుత్వం) సూత్రాన్ని తప్పక పాటించాలని లోకేశ్ దిశానిర్దేశం చేశారు. వ్యక్తిగతంగా (పర్సనల్) ప్రజలకు, కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండాలని, మానవత్వం, అణకువతో వ్యవహరించాలని హితవు పలికారు. "ఎదిగేకొద్దీ ఒదిగి ఉండాలి. ప్రధాని మోదీ గారి నుంచి నేను ఈ విషయం నేర్చుకున్నాను. ఆయన నా నుంచి కూడా ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారు. మనం కూడా విమర్శలను స్వీకరించి మార్పు చేసుకోవాలి" అని అన్నారు. రెండో 'పీ' అయిన పార్టీ విషయంలో కష్టపడి పనిచేసే కార్యకర్తలను గుర్తించాలని, అలకబూనిన వారిని దగ్గరకు తీసుకోవాలని సూచించారు. ఇక మూడో 'పీ' అయిన ప్రభుత్వం గురించి మాట్లాడుతూ.. నేతలు కేవలం పోస్ట్ ఆఫీసుల్లా కాకుండా, తమ నియోజకవర్గాల్లోని సమస్యల పరిష్కారానికి చొరవ చూపే లీడర్లలా వ్యవహరించాలని కోరారు. పాఠశాలలు, ఆసుపత్రులను తనిఖీ చేస్తూ ప్రభుత్వ పథకాల అమలును పర్యవేక్షించాలని ఆదేశించారు.

**వైసీపీ దుష్ప్రచారంపై ఐక్య పోరాటం**

వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను ఐక్యంగా తిప్పికొట్టాలని లోకేశ్ పిలుపునిచ్చారు. "డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలియని వ్యక్తి జగన్ రెడ్డి. డీఎస్సీపై మేం చిత్తశుద్ధితో 16 వేల పోస్టులు భర్తీ చేశాం. ఈ ఐదేళ్లలో 30 వేల పోస్టులు భర్తీ చేస్తాం. పోలీస్ నియామకాల్లోనూ అంతే. అయినా మనపైనే విమర్శలు చేస్తున్నారు. వాస్తవాలను ప్రజలకు వివరించాలి" అని అన్నారు. సొంత బాబాయి హత్య కేసు, లిక్కర్ స్కామ్ గురించి మాట్లాడని జగన్.. కేవలం డీఎస్సీపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇది తెలుగుదేశం పార్టీ 3.0 వెర్షన్ అని, 'నో ఇగో, ఓన్లీ సర్వీస్' అనే నినాదంతో పనిచేయాలని లోకేశ్ స్పష్టం చేశారు. "పార్టీ నిర్ణయం తీసుకున్నాక అందరూ కట్టుబడి ఉండాలి. అహంకారం వద్దు, కలిసికట్టుగా రాష్ట్రాన్ని, పార్టీని నడిపిద్దాం" అని ఆయన ముగించారు. తన ఎదుగుదలకు కారణం కార్యకర్తల సహకారమేనని లోకేశ్ పేర్కొన్నారు.

# ఎల్‌నినో స్పీడ్ బ్రేకర్ లాగా వచ్చింది

మొదటిపేజీ తరువాయి - ఉందని, ఇది అభివృద్ధికి స్పీడ్ బ్రేకర్ లాగా పరిణమించిందని రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. అయితే, ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతమైన నాయకత్వంలో ఈ విపత్తును ఎదుర్కొని రైతులకు అండగా నిలుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. లీడర్‌షిప్ కాన్క్లేవ్‌లో పాల్గొన్న ఆయన, రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులు, ప్రభుత్వ చర్యలపై ప్రసంగించారు. ఎల్‌నినో కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 56 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని జిల్లాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉందని, అన్నమయ్య జిల్లాలో 76 శాతం, ప్రకాశంలో 70 శాతం, చిత్తూరులో 65 శాతం, విశాఖపట్నంలో 60 శాతం వర్షపాతం లోటు ఉందని గణాంకాలతో సహా వివరించారు. రాష్ట్రంలోని 680 మండలాల్లో వర్షాలు లేక కరవు ఛాయలు అలుముకున్నాయని తెలిపారు. అయితే, ఈ పరిస్థితిని ముందుగానే అంచనా వేసి గత ఏడాదే చెరువులను నింపడం వంటి ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు. ఈ కష్టకాలంలో కొందరు 'గొడ్డలి పార్టీ' నాయకులు రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని అచ్చెన్నాయుడు విమర్శించారు. గతంలో పట్టిసీమను వ్యతిరేకించి, ఐదేళ్ల పాటు ఉచిత పంటల బీమా అని చెప్పి కనీసం ప్రీమియం కూడా చెల్లించని వారు ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 46 లక్షల మంది రైతులకు పంటల బీమా సౌకర్యం కల్పించిందని, ఇప్పటికే రూ.4,800 కోట్లు బీమా చేశామని స్పష్టం చేశారు. 27 నెలల క్రితం అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నమైన రాష్ట్రాన్ని చంద్రబాబు మళ్లీ గాడిన పెట్టారని అచ్చెన్నాయుడు కొనియాడారు. గతంలో రాజమండ్రి సూపర్ సైక్లోన్, శ్రీకాకుళంలో తితిలి తుపాను వంటి భయంకరమైన విపత్తులను చంద్రబాబు సమర్థంగా ఎదుర్కొన్నారని అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. 30 ఏళ్ల క్రితమే నీటి సమస్యపై ఆయన దృష్టి సారించారని, 2014-19 మధ్య సాగునీటి ప్రాజెక్టులపై రూ.65 వేల కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. 2019లో టీడీపీ గెలిచి ఉంటే రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు పూర్తయ్యేవని అభిప్రాయపడ్డారు. ప్రజాప్రతినిధులు వాస్తవాలు గ్రహించి రైతులకు ధైర్యం చెప్పాలని ఆయన సూచించారు.

# వాట్సప్ గవర్నెన్స్, డిజిటల్ సేవలు

మొదటిపేజీ తరువాయి - రెండోరోజు లీడర్‌షిప్ కాన్క్లేవ్‌లో ప్రసంగించిన ఆయన, కొన్ని నియోజకవర్గాలు పౌర సేవల్లో మంచి ఫలితాలు సాధిస్తున్నాయని, అన్ని నియోజకవర్గాలు ఆ ఉత్తమ పద్ధతులను (బెస్ట్ ప్రాక్టీసెస్) అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేస్తున్నామని, దీనివల్ల ఏటా రూ.1000 కోట్ల ఆదాయం వదులుకుంటున్నామని చంద్రబాబు గుర్తుచేశారు. ఎక్కడైనా ఇసుక అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిపోతే కఠినంగా అడ్డుకోవాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం విధానాన్ని అస్తవ్యస్తం చేసి, నకిలీ బ్రాండ్లతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని విమర్శించారు. ఇప్పుడు మద్యం విక్రయాల్లో పారదర్శకత తీసుకొచ్చామని, ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువకు విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయంలో అవకతవకలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు.

**ఫేక్ ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టండి..**

ప్రభుత్వంపై జరుగుతున్న ఫేక్ ప్రచారాలను వాస్తవాలతో సమర్థంగా తిప్పికొట్టాలని నేతలకు సూచించారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలను ఆన్‌లైన్‌లోనే అందిస్తున్నామని, క్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భద్రమైన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నామని వివరించారు. నియోజకవర్గాల్లోని దీర్ఘకాలిక సమస్యలను సుమోటోగా స్వీకరించి పరిష్కరించాలని, తద్వారా ఎమ్మెల్యేలకు ప్రజల్లో మంచి పేరు వస్తుందని అన్నారు. ప్రజల సమస్యల పట్ల మానవత్వంతో స్పందిస్తే సానుకూల దృక్పథం ఏర్పడుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా భూ వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, 2027 మార్చి నాటికి భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. 'సంజీవని' ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తున్నామని, గత మూడేళ్లుగా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని గుర్తుచేశారు. గత సమావేశంలో ఎమ్మెల్యేలు లేవనెత్తిన అంశాలను సమీక్షించి, 175 నియోజకవర్గాల్లో రూ.20,400 కోట్ల విలువైన 616 అభివృద్ధి పనులను మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు.

# గ్రామ అభివృద్ధికి కృషి

దశలవారీగా అభివృద్ధి పనులు..

సర్పంచ్ నేనావత్ రవి నాయక్..



**మహేశ్వరం, సెప్టెంబర్ 9,పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** గ్రామ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని పెద్దమ్మ తండా సర్పంచ్ నేనావత్ రవి నాయక్ తెలిపారు. బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో దశల వారీగా అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఒక లక్ష రూపాయలతో నీటి మోటార్ ను కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు తీర్మానం చేయడం జరిగిందని ఆయన అన్నారు. పెండింగ్ లో ఉన్న పనులను చేపట్టి పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణానాయక్, పంచాయతీ కార్యదర్శి మల్లేష్, వార్డు సభ్యులు సుజాత, వసంత, గోపాల్, బాబు, శాంతి, సునీత, వినోద్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ..



**మహేశ్వరం, సెప్టెంబర్ 9, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని కల్వకోల్ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ తెలిపారు. బుధవారం వి బి జి రామ్ జీ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ జల్ కార్యక్రమంలో భాగంగా గ్రామ సభను నిర్వహించారు. మిషన్ భగీరథ నీటి సంరక్షణ గురించి వివరించారు. బస్సులు, పాఠశాల సమస్యలపై గ్రామస్తులు సభ దృష్టికి తెచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ రఘు, కార్యదర్శి వేణు, వార్డు సభ్యులు మంగ, ఉపాధ్యాయులు పుష్పరాగం, అంగన్వాడి టీచర్ సంతోష, గీత, మాధవి, రేణుక, కవిత పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతకు భూమి పూజ చేసిన ఎంపీడీవో అనిల్ రెడ్డి



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 9 బుధవారం ఓదెల నూతన తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ రెడ్డి ఇంకుడు గుంత నిర్మాణం కోసం భూమి పూజ చేశారు వేసవికాలంలో భూగర్భ జలాల్లో నీరు ఇంకిపోయి నీటి కొరత ప్రభావం ఎక్కువగా కనబడుతుంది . ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు పెరిగి సాగు,తాగునీరుకు ఇబ్బంది లేకుండా ఉపయోగపడతాయి వర్షాకాలంలో వర్షపు నీరు వృధా కాకుండా ఉంచేందుకు ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయో పడతాయి . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కనికి రెడ్డి సతీష్, ఓదెల గ్రామ కార్యదర్శి వెంకట లక్ష్మణ్, కొలనూరు గ్రామ సర్పంచ్ పల్లె కనుకయ్య ఈసీ శ్వేత, జనార్ధన్ ,ఫీల్డ్ అసిస్టెంట్ చెరుకు శ్రీనివాస్ ,గ్రామపంచాయతీ సిబ్బంది గడ్డం రాజు, తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ గృహప్రవేశంలో లబ్ధిదారులకు వస్త్రాలు అందజేసిన దోమకొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆసబోయిన శ్రీనివాస్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి :సెప్టెంబర్ 09(పోరు తెలంగాణ న్యూస్:) :** జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలో ఇందిరమ్మ గృహప్రవేశం భాగంగా గ్రామ సర్పంచ్ ఆశ బోయిన అక్షరా శ్రీనివాస్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆశా బోయిన శ్రీనివాస్ లబ్ధిదారులకు నూతన వస్త్రాలు సమర్పించడం అయినది. ఈ కార్యక్రమంలో ముత్యంపేట్ గ్రామ అధ్యక్షుడు ముక్త గారి సిద్ధ గౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తాటిపల్లి భాస్కర్ రెడ్డి డాక్టర్ రాజు తోటపల్లి విజయ రెడ్డి మల్ల గంగ మని వార్డ్ మెంబర్ మ్రాజు లక్ష్మి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్రాజు నర్సింలు కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు కొత్తపల్లి నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది తెలంగాణ ప్రభుత్వానికి పూత సలహాలు షబ్బీర్ అలికి సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.




# సర్పంచుల గళం నొక్కే యత్నం అశ్వాపురంలో 9 మంది బీఆర్ఎస్ సర్పంచుల ముందస్తు అరెస్టు!

'చలో హైదరాబాద్'కు వెళ్లకుండా తెల్లవారుజాము నుంచే పోలీసుల నిఘా, నిర్బంధం

గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ శాంతియుత పోరుకు పిలుపు

హక్కుల కోసం ప్రశ్నిస్తే పోలీసులతో అణచివేస్తారా: బీఆర్ఎస్ శ్రేణుల ధ్వజం



**భద్రాద్రి కొత్తగూడెం, పోరు తెలంగాణ(పినపాక నియోజకవర్గం ప్రతినిధి) అశ్వాపురం సెప్టెంబర్ 9 :-** గ్రామాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని, ఏళ్ల తరబడి నిలిచిపోయిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సర్పంచులు చేపట్టిన 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని ప్రయోగించిందని బీఆర్ఎస్ పార్టీ తీవ్రస్థాయిలో మండిపడింది. ప్రజల తరఫున ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించేందుకు రాష్ట్ర రాజధానికి బయలుదేరుతున్న సర్పంచులను ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని ఆక్షేపించింది. బుధవారం తెల్లవారుజాము నుంచే పోలీసులు మండలవ్యాప్తంగా నిఘా పెట్టి తొమ్మిది మంది బీఆర్ఎస్ సర్పంచులతో పాటు ముఖ్య నాయకులను అదుపులోకి తీసుకుని అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టుల అనంతరం పోలీస్ స్టేషన్ వద్ద బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై నిప్పులు చెరిగారు. గ్రామాల్లో ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించేందుకు సర్పంచులు తమ సొంత ఆస్తులు అమ్మి, అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు పూర్తి చేశారని గుర్తుచేశారు. అయితే ప్రభుత్వం ఏళ్ల తరబడి బిల్లులు చెల్లించకుండా వారిని తీవ్ర మానసిక, ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయకుండా అభివృద్ధిని స్తంభింపజేయడమే కాకుండా, తమ న్యాయమైన హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తుంటే పోలీసులను అడ్డంపెట్టుకుని అడ్డుకోవడం నియంతృత్వ పాలనకు నిదర్శనమని ధ్వజమెత్తారు. పోలీసు కేసులు, ముందస్తు నిర్బంధాలతో సర్పంచుల ఆవేదనను, ఉద్యమ స్ఫూర్తిని అణచివేయడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బిల్లుల నిధులను విడుదల చేయకపోతే గ్రామాల నుంచి హైదరాబాద్ వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ముందస్తుగా అదుపులోకి తీసుకున్న వారి వివరాలు. బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మ్రి మల్లారెడ్డి మొండికుంట సర్పంచ్ మ్రి సంధ్య మల్లారెడ్డి, నెల్లిపాక సర్పంచ్ ముంద్రు వెంకట రామకృష్ణ, ఆనందపురం సర్పంచ్ ముర్రం సమ్మయ్య, గొందిగూడెం సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి, గొల్లగూడెం సర్పంచ్ కొంద్రు సమ్మయ్య, ఎలకలగూడెం సర్పంచ్ కలేటి నాగమణి, జగ్గారం సర్పంచ్ సున్నం తిరుపతమ్మ, చింతిర్యాల కాలనీ సర్పంచ్ కొరస అలివేలు, కల్యాణపురం సర్పంచ్ లకావత్ రామారావు తదితరులు ఉన్నారు.

# కేసీఆర్‌కు ఏ హాని జరిగినా సీఎం రేవంత్‌రెడ్డిదే బాధ్యత

ఫామ్‌హౌస్ పై రౌడీ మూకల దాడి యత్నం కుట్రపూరితం

కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని ఉద్దేశపూర్వక కుట్రలు చేస్తున్నారని మండిపాటు

ఈర్లపల్లి శంకర్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్

అవాంఛనీయ ఘటన పై అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో ప్రభుత్వంపై ఫిర్యాదు





**భద్రాద్రి కొత్తగూడెం,పోరు తెలంగాణ(పినపాక నియోజకవర్గం (ప్రతినిధి) అశ్వాపురం సెప్టెంబర్ 9: –** బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద చోటుచేసుకున్నట్లు ఆరోపిస్తున్న అవాంఛనీయ ఘటనపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.కేసీఆర్ భద్రతకు ముప్పు కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేసీఆర్‌కు ఏదైనా హాని జరిగితే అందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే బాధ్యత వహించాల్సి ఉంటుందని బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా హెచ్చరించారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై రౌడీ మూకలతో దాడికి యత్నించడం సాధారణ ఘటన కాదని,దీని వెనుక రాజకీయ కుట్ర ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.ఈ విషయంపై జరుగుతున్న వాంఛనీయ సంఘటనలపై, ప్రభుత్వంపై,స్థానిక అశ్వాపురం పోలీస్ స్టేషన్లో బుధవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో లిఖిత పూర్వకమైన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న కేసీఆర్ భద్రత విషయంలో ప్రభుత్వం మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నప్పటికీ,ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకనే ఆయనపై వివిధ రకాలుగా ఒత్తిడి తీసుకురావడానికి, భయభ్రాంతులకు గురిచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు తాజాగా ఫామ్‌హౌస్ వద్ద చోటుచేసుకున్న ఘటన కూడా అదే కుట్రలో భాగమా అనే అనుమానాలను వ్యక్తం చేశారు.ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే సమగ్ర దర్యాప్తు చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఈర్లపల్లి శంకర్ తీరుపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.కెసిఆర్ చావుకు ఎదురెల్లి తెలంగాణ తెచ్చిన పోరాటయోధుడని, ఆ ఫలాలను నేడు అనుభవిస్తూ తెలంగాణ సాధకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ చావు కోరడం వెనక కుటిలయత్నాలు దాగి ఉన్నాయని అన్నారు.ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ఈర్లపల్లి శంకర్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా ప్రతినిధులు,ప్రతిపక్ష నాయకుల భద్రత విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అధికారులు, నాయకులు నిర్లక్ష్యం వహిస్తే ప్రజాస్వామ్యానికి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడతాయని హెచ్చరించారు. ఫామ్‌హౌస్ వద్ద చోటుచేసుకున్న ఘటనపై బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. ప్రభుత్వ వైఖరిపై,ఘటనకు సంబంధించిన అంశాలపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఫామ్‌హౌస్ పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత పెంచాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

**"కేసీఆర్‌కు ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత"**

కేసీఆర్‌కు ఏదైనా హాని జరిగితే అందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేతకు రక్షణ కల్పించడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధ బాధ్యత అని, రాజకీయ కక్షలకు తావులేకుండా చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరారు. కేసీఆర్‌పై జరుగుతున్నాయని ఆరోపిస్తున్న వరుస పరిణామాలను బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. ప్రతిపక్షాన్ని అణచివేసే ప్రయత్నాలు మానుకోవాలని, రాజకీయ విభేదాలను రాజకీయంగానే ఎదుర్కోవాలని హితవు పలికారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగించి ప్రతిపక్ష నేతలను వేధిస్తోందనే భావన ప్రజల్లో కలగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, దాడి యత్నం వెనుక ఉన్న వ్యక్తులు, వారి ఉద్దేశాలు, వారికి సహకరించిన వారెవరైనా ఉంటే వారందరినీ వెలుగులోకి తీసుకురావాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. పోలీస్ శాఖ ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ భద్రత విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన ప్రకటన చేయాలని, ఫామ్‌హౌస్ ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ శ్రేణులు కోరాయి. లేనిపక్షంలో ప్రజాస్వామ్య పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మ్రి మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లుమల్లారెడ్డి,సీనియర్ నాయకులు ఈదర సత్యనారాయణ,వెన్న అశోక్ కుమార్,చుంచు రామ్మూర్తి,కంచుగట్ల వీరభద్రం,నేలపట్ల సత్యనారాయణ రెడ్డి,భూక్యా చందులాల్ సర్పంచులు ముర్రం సమ్మయ్య, కొంద్రు సోమయ్య, ఉప సర్పంచులు దేవున బోయిన మహేష్,చల్లా రాజేష్,గొర్రెముచ్చు వెంకట రమణ,నజీర్ షోను తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల సమస్యల పరిష్కారానికి జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం





**పోరు తెలంగాణ,మంచిర్యాల జిల్లా, సెప్టెంబర్ 9 :** రాష్ట్ర సర్పంచుల సంఘం ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన సర్పంచులు తమ సమస్యలు, హక్కులు మరియు ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంచిర్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ రాములు కి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సర్పంచుల సంఘం నాయకులు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, ప్రస్తుతం అనేక పరిపాలనా, ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీలకు తగిన ఆర్థిక స్వేచ్ఛ, సర్పంచులకు గౌరవప్రదమైన అధికారాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**సర్పంచుల ప్రధాన డిమాండ్లు:**

1. ఉప సర్పంచ్ చెకపవర్ రద్దు చేయాలి.
2. గ్రామ పంచాయతీల జనరల్ ఫండ్స్ వినియోగంపై ఉన్న ఆంక్షలను తొలగించి, ట్రెజరీ విధానంతో సంబంధం లేకుండా పంచాయతీ ఖాతా ద్వారా నిబంధనల ప్రకారం నిధులను వినియోగించుకునే అవకాశం కల్పించాలి.
3. సర్పంచుల గౌరవ వేతనాన్ని నెలకు రూ.60,000కు పెంచాలి.
4. గ్రామ పంచాయతీలకు తగిన ఆర్థిక వనరులు, పరిపాలనా స్వేచ్ఛ కల్పించి గ్రామాల అభివృద్ధికి మరింత అవకాశం కల్పించాలి.

సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చెన్నూరు సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి మణిదీపక్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పులి రాజశేఖర్, రామగిరి రాము, బీరాయా, గోపి, కృష్ణ, సతీష్, సాయికృష్ణ, పున్నం తిరుపతి, లక్ష్మణ్ తదితర జిల్లా కమిటీ సభ్యులతో పాటు వివిధ మండలాలకు చెందిన సర్పంచులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సర్పంచుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, గ్రామ పంచాయతీల బలోపేతానికి మరియు గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా సర్పంచుల సంఘం నాయకులు కోరారు.

# ముత్యాలమ్మపేట సబ్ సెంటర్‌లో ఘనంగా సీమంతం



**బూర్గంపాడు సెప్టెంబర్ 9 4 తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ఐటీసీ, ఐజీడీ ఎన్జీవో ఆధ్వర్యంలో ముత్యాలమ్మపేట సబ్ సెంటర్‌లో గర్భిణీలకు సీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సారపాక పంచాయతీ ఉపసర్పంచ్ కన్నదారి రమేష్, పంచాయతీ సెక్రటరీ గుగులోత్ రవికుమార్, వార్డు మెంబర్లు, హాజరై గర్భిణీ స్త్రీలను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు, గర్భధారణ సమయంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం పంచాయతీ సెక్రటరీ, ఉప సర్పంచ్, మాట్లాడుతూ గర్భిణీలు గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య పరిరక్షణకు పాటించాల్సిన సూచనలను వివరించారు. ఐటీసీ ఎఫ్‌సీ స్వాతి మాట్లాడుతూ గర్భిణీలకు పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించారు. గర్భిణీలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవచ్చని తెలిపారు. అనంతరం గర్భిణీలకు మిల్లెట్ ఆహారాన్ని అందజేశారు. గర్భిణీల ఆరోగ్యం, పోషకాహారంపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సారపాక మేజర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ గుగులోత్ రవికుమార్, ఉపసర్పంచ్ కన్నదారి రమేష్, వార్డు సభ్యులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హెల్త్ సూపర్‌వైజర్, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, ఐటీసీ, ఐజీడీ ఎన్జీవో నుంచి డీసీ కుసుమ, ఐటీసీ ఎఫ్‌సీ స్వాతి, ప్రశాంతి, కల్యాణ్, సాయికుమార్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు...

# ఎస్ ఐ ఆర్ లో ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







పోరు తెలంగాణ మంచిర్యాల,సెప్టెంబర్ 9, 2026 : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ - 2026లో మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఓటర్లు అందిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం నర్వ గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలు నోటీసుల జారీ, విచారణ ప్రక్రియలను వేగవంతం చేసి నిర్ణీత గడువుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హత గల ప్రతి ఒక్క ఓటరు వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రక్రియ నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో ఓటర్లకు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని టేకుమట్ల గ్రామంలో తహసిల్దార్ వనజ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాబు లతో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కుందారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తహసిల్దార్ తో కలిసి సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజన నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఈ క్రమంలో పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని, మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. అనంతరం వేలాల గ్రామంలో ఇసుక రీచ్ నుండి ఎస్.ఎస్.ఎం.ఎం.ఎస్. వెబ్ సైట్ ద్వారా చేపడుతున్న ఇసుక సరఫరా ప్రక్రియను పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఇసుకను పారదర్శకంగా, అధికారికంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఆన్ లైన్ లో ఇసుక బుక్ చేసుకున్న వినియోగదారులకు బుకింగ్ ప్రకారం నిర్ణీత గడువులోగా సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షించాలని, ఇసుకను అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ

# జలసిరి ఫార్మ్ పాండ్ పనులను పరిశీలించిన ఎంపీడీవో






**పోరు తెలంగాణ మంచిర్యాల సెప్టెంబర్ 9 :** జైపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు రావు, ఏపీ డి కె . శ్రీనివాస్ జైపూర్ మండలంలోని టేకుమట్ల గ్రామపంచాయతీని సందర్శించడం జరిగింది.గ్రామ పంచాయతీ లో జరుగుచున్న జలసిరి ఫార్మ్ పాండ్ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని వీబీ జి రామ్ జి సిబ్బందిని ఆదేశించారు. అనంతరం గ్రామపంచాయతీలోని యుపిఎస్ స్కూల్ పరిశీలించి వాటర్ గది లోకి వర్షం నీరు లోపలికి రాకుండా తరగతి గదికి ముందు, లోపల ఫ్లోరింగ్ చేయించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. తర్వాత ఇందారం జీపీ ని విజిట్ చేసి కార్యాలయంలో నిర్వహిస్తున్న సర్ ఫామ్స్ పరిశీలించి త్వరగా నమోదు పూర్తి చేయాలని బి ఎల్ ఓ లకు సూచించడం జరిగింది.గ్రామ ప్రజలకు సర్ నమోదు ప్రక్రియ పై అవగాహన కలిగించి, ఎవరిదైనా పేర్లు ఓటర్ లిస్ట్ నందు నమోదు కానిచో లేదా ఏమైనా తప్పులు ఉన్నట్లయితే సరిదిద్దుకొనుటకు అవకాశం కలదని,నోటీస్ అందిన వారు సంబంధిత డాక్యుమెంట్ సమర్పించాలని సూచించడం జరిగింది. అనంతరం ఈ పర్యటనలో ఎంపిడిఓ వెంట పంచాయతీ కార్యదర్శి , ఈసీ , ఏపీఓ , టి ఎ ,జీపీవో , ఎఫ్ ఎ, ఇతర శాఖల అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి తుకారాం రాథోడ్





**పోరు తెలంగాణ జూలూరుపాడు ప్రతినిధి సురేష్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారం రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ తనకి లో భాగంగా సిబ్బంది సమయపాలన పాటించాలని రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. రోగులకు ఎమర్జెన్సీ మందులు పాముకాటు ఏఎస్విలు,ఏఆర్ వీలు అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలని మందుల కొరత రాకుండా చూసుకోవాలని సూచనలు ఇచ్చారు.రోగులకు అందుతున్నటువంటి సేవలు గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.జ్వర పీడిత బాధితులు పెరుగుతున్నటువంటి కారణంగా పంచాయితీ సిబ్బంది తో కలిసి ఆశలు డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించడం.హెల్త్ క్యాంపులు నిర్వహించడం.మరియు అదే విధంగా స్కూల్స్ మరియు హాస్టల్స్ విజిట్ చేయడం. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పల్లెల్లో పరిశుభ్రత పచ్చదనము మురికివాడలో మురికి నిలవకుండా ఉండడం గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వెంకటేశ్వర్లు, హెడ్ నర్స్ ఇందిరా,స్టాఫ్ నర్స్ జాన్ బి, ఫార్మసిస్ట్ శశికళ,హెచ్ వీలు రాధిక,ప్రియదర్శిని మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఖబర్దార్ ఎమ్మెల్యే సంజయ్ అబద్ధపు ప్రచారం మానుకో

### కేసీఆర్ ఇచ్చిన హామీలపై ముందుగా ప్రజలకు సమాధానం చెప్పాలి

### నీ వైఖరి మార్చుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు: కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైస్



**పోరు తెలంగాణ ప్రతినిధి //మెట్పల్లి:** అబద్ధపు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తన వైఖరిని మార్చుకోవాలని, లేకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైస్ తీవ్రంగా హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల గురించి ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడే ముందు, గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలపై ముందుగా సమాధానం చెప్పాలని రైస్ డిమాండ్ చేశారు. కేసీఆర్ మెప్పు కోసం ఎగిరి ఎగిరి పడుతూ, అనవసరంగా అధికారులపై గొంతు చించుకొని అరవడం మానుకోవాలని హితవు పలికారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని, ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి ఇస్తానని, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? వాటిని ఎందుకు అమలు చేయలేదో ముందుగా కేసీఆర్‌ను ప్రశ్నించి, ప్రజలకు సమాధానం చెప్పించాలని రైస్ అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ఏమిటని ఆయన నిలదీశారు. కేసీఆర్ పాలనలో ఇచ్చిన హామీలు, చేసిన వాగ్దానాలు, తీసుకున్న నిర్ణయాలపై ప్రజలకు పూర్తి వివరాలు చెప్పిన తర్వాతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు ఎమ్మెల్యే సంజయ్‌కు ఉంటుందని రైస్ స్పష్టం చేశారు. మెట్పల్లి ప్రాంతంలో వందలాది కుటుంబాలకు ఉపాధి కల్పించిన షుగర్ ఫ్యాక్టరీని మూసివేయడం వల్ల కార్మికులు, వారి కుటుంబాలు ఎదుర్కొన్న ఇబ్బందులకు ఎవరు బాధ్యత వహిస్తారు? రైతులు, కార్మికులు, ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాల విషయంలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు ఎమ్మెల్యే సంజయ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఐదు రూపాయల భోజనం కార్యక్రమం పరిస్థితి ఏమిటో, కోరుట్లలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌ను అర్ధాంతరంగా ఎందుకు మూసివేశారో ప్రజలకు వివరించాలని రైస్ ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబ పాలనలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు, రైతులకు సంబంధించిన హామీలు, దళితులు, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలపై కూడా ఎమ్మెల్యే సంజయ్ ప్రజలకు సమాధానం చెప్పాలి అని రైస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి మాట్లాడుతూ, "ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రశ్నించే ముందు గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు ఎందుకు అమలు కాలేదో ఎమ్మెల్యే సంజయ్ ప్రజలకు సమాధానం చెప్పాలి. ప్రజా సమస్యలపై రాజకీయ విమర్శలు చేయడం కాకుండా వాస్తవాలను ప్రజల ముందుంచాలి" అని అన్నారు. అలాగే, "కేసీఆర్ మెప్పు కోసం రాజకీయ విమర్శలు చేయడం మానుకుని, కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. ప్రజలను తప్పుదోవ పట్టించే అబద్ధపు ప్రచారాన్ని కొనసాగిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున మరింత బలంగా ప్రశ్నిస్తుంది" అని మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి స్పష్టం చేశారు. 2014లో అప్పుల్లో ఉన్న తమ కుటుంబం ఇప్పుడు వందల కోట్ల రూపాయల ఆస్తులు ఎలా సంపాదించిందనే విషయంపై ప్రజల్లో అనేక ప్రశ్నలు ఉన్నాయని, ఈ సంపదకు సంబంధించిన వివరాలను ప్రజలకు వెల్లడించాలని రైస్ డిమాండ్ చేశారు. ఎన్నికల్లో డబ్బు ప్రభావం, అవినీతి ఆరోపణలపై కూడా ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు నీతులు వల్లించడం సిగ్గుచేటని రైస్ విమర్శించారు. ముందుగా కేసీఆర్ పాలనలో జరిగిన పరిణామాలు, తమ కుటుంబ రాజకీయ ప్రయాణం, ప్రజలకు ఇచ్చిన హామీలు, వాటి అమలు పరిస్థితిపై ప్రజలకు సమాధానం చెప్పి, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని విమర్శించాలని సూచించారు. కేసీఆర్ మెప్పు కోసం అనవసరంగా రాజకీయ విమర్శలు చేయడం, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడం మానుకోవాలని ఎమ్మెల్యే సంజయ్‌కు రైస్ సూచించారు. ప్రజా సమస్యలపై నిజాయితీగా మాట్లాడి, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. "కాంగ్రెస్ పార్టీని విమర్శించే ముందు కేసీఆర్ గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేసుకో. దళిత ముఖ్యమంత్రి, మూడెకరాల భూమి, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు వంటి హామీలు ఏమయ్యాయో ప్రజలకు సమాధానం చెప్పు. షుగర్ ఫ్యాక్టరీ ఎందుకు మూతపడింది? ఐదు రూపాయల భోజనం ఏమైంది? కాల్ సెంటర్ ఎందుకు మూసివేశారు? ఇవన్నీ ప్రజలకు వివరించిన తర్వాతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించు. ప్రజలను తప్పుదోవ పట్టించే అబద్ధపు ప్రచారాన్ని మానుకో. నీ వైఖరి మార్చుకోకపోతే ప్రజలే తగిన సమాధానం చెబుతారు" అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బర్ల సూరి, కౌన్సిలర్లు బత్తుల నరేష్, అజయ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట ప్రణయ్, కాంగ్రెస్ నాయకులు బర్ల వంశీ, లవ్ కుమార్, మార్గం కిరణ్, శ్రీనివాసరావు, అందె మారుతి, వంగ వేణు, జాజాల రాజగోపాల్, కాసిఫ్, సైఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం 2026-27 ధాన్యం కొనుగోలుకు ముందస్తు ఏర్పాట్లు



### కలెక్టర్ కె. హరిత.....

**పోరు తెలంగాణ సెప్టెంబర్ 09: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వానాకాలం 2026-27 సీజన్ వరి ధాన్యం కొనుగోలుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత ఆదేశించారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో పౌర సరఫరాల అధికారి, జిల్లా మేనేజర్, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం నిల్వకు గోదాములను వెంటనే గుర్తించి సిద్ధం చేయాలని, ఏజెన్సీలతో ముందస్తు సమావేశాలు నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలను లోతట్టు ప్రాంతాల్లో కాకుండా ఎత్తైన, చదునైన ప్రదేశాల్లో ఏర్పాటు చేసి, అక్టోబర్ 1 నాటికి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, నిర్దేశిత 16 అంశాలకు సంబంధించిన ఫోటోలను తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని, గత సీజన్ ధాన్యం, గన్నీ సంచుల లెక్కలను ఏజెన్సీలు త్వరగా సరిచూసి పూర్తి చేయాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని, రవాణా వాహనాలు, గన్నీ సంచుల నిల్వకు ప్రణాళిక సిద్ధం చేసి నిబంధనలు పాటించాలని తెలిపారు. రైతులకు సకాలంలో, పారదర్శకంగా సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

# తెలంగాణ గర్వించదగ్గ మహనీయుడు కాళోజి నారాయణరావు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**పోరు తెలంగాణ మంచిర్యాల,సెప్టెంబర్ 9, 2026:** తెలంగాణ గర్వించదగ్గ మహనీయుడు కాళోజి నారాయణరావు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు ల తో కలిసి హాజరై కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం ప్రతిధ్వనిగా కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీ సుపరిచితులని అన్నారు. తెలంగాణ వైతాళికుడిగా జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా జీవించాడని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కాళోజీ జయంతి రోజున తెలంగాణ భాషా దినోత్సవంగా వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. విద్యార్థి దశలోనే నిజాంను ఎదిరించి తెలంగాణలో విద్యా వ్యాప్తికి కృషి చేశారని, తన రచనలతో ప్రజలను చైతన్య పరుస్తూ ఆదర్శంగా నిలిచారని అన్నారు. కాళోజీ నారాయణరావు బహు బాషా కోవిదులు అని, కవిగా, రచయితగా తెలుగుతో పాటు వివిధ భాషలలో హ్యూమన్ రైట్స్, కుల వివక్ష లేని సమాజంపై రచనలు చేశారని తెలిపారు. మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ రావు దేశ్ పాండే, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ ను దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బంగారు గల్ల లాజర్..



**మహేశ్వరం, సెప్టెంబర్ 9, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను అసభ్య పదజాలంతో దూషించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు సభ్యత్వాన్ని రద్దు చేయాలని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బంగారు గల్ల లాజర్ డిమాండ్ చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై కుల దురాహంకారంతో అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని అన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు అహంకార పూరితంగా వ్యాఖ్యలు చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని అన్నారు. దళిత సమాజానికి మధు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. తెలంగాణ ప్రజలను దళితులను అవమానించడమేనని తక్షణమే క్షమాపణ చెప్పాలని అన్నారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా స్పీకర్ పై అసభ్య పదజాలంతో దూషించడం సిగ్గుచేటని విమర్శించారు. ఆయనను తక్షణమే శాఖాపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్రవ్యాప్త ఆందోళనకు శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు.

# రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

### వృద్ధులకు అనాధలకు అల్పాహారం పంపిణీ చేసిన డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్





**పోరు తెలంగాణ మంచిర్యాల సెప్టెంబర్ 9 :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎంపీ మందాడి అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, హైదరాబాద్ మహాత్మా గాంధీ హాస్పిటల్ లో వృద్ధులకు అనాధలకు 50 మందికి అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది అనంతరం అనిల్ యాదవ్ నివాసంలో కేక్ కట్ చేసి సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిగె శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగయ్య యాదవ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింహ యాదవ్ సర్పంచుల సంఘం పోరం అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవ్ డాక్టర్ రాజేష్ యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు

# స్పీకర్ ను దూషించిన ఎమ్మెల్సీ పై చర్యలు తీసుకోవాలి

### అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకుడు మాటూరి రవికుమార్..



**మహేశ్వరం, సెప్టెంబర్ 9, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను అసభ్య పదజాలంతో దూషించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు సభ్యత్వాన్ని రద్దు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకుడు మాటూరి రవికుమార్ డిమాండ్ చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై కుల దురాహంకారంతో అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని అన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు అహంకార పూరితంగా వ్యాఖ్యలు చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని అన్నారు. దళిత సమాజానికి మధు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. తెలంగాణ ప్రజలను దళితులను అవమానించడమేనని తక్షణమే క్షమాపణ చెప్పాలని అన్నారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా స్పీకర్ పై అసభ్య పదజాలంతో దూషించడం సిగ్గుచేటని విమర్శించారు. ఆయనను తక్షణమే శాఖాపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు.

# తెలుగు భాష దినోత్సవం, కాళోజి నారాయణరావు 112వ జయంతి

కాళోజి చూపిన మార్గంలో నడవాలని కలెక్టర్ పిలుపు....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 09: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ కాళోజి నారాయణరావు 112వ జయంతి సందర్భంగా బుధవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హరిత జ్యోతి ప్రజ్వలన చేసి, కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్, రెవెన్యూ కలెక్టర్ డేవిడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ యాదవ్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నోడల్ అధికారి భాస్కర్, మార్కెట్ చైర్మన్ మంగ, జడ్పీ సీఈవో తదితరులు పాల్గొన్నారు.కాళోజి సేవలు, సమాజం పట్ల బాధ్యతాభావాన్ని కలెక్టర్ స్మరించుకుంటూ, సామాజిక చైతన్యం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన విగ్రహాలకు బదులు మట్టి గణపతులను ప్రతిష్ఠించి, నిమజ్జన సమయంలో నీటి వనరులు కలుషితం కాకుండా చూడాలని పేర్కొన్నారు. పర్యావరణహిత పద్ధతుల ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించవచ్చని, ప్రజలు ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో కార్యక్రమంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి హైమద్, జిల్లా రవాణా శాఖ అధికారి, జిల్లా బాలల సంరక్షణ శాఖ అధికారి,

## కలెక్టరేట్ ఆవరణలో నూతన పార్కింగ్ సదుపాయం ప్రారంభించిన కలెక్టర్ కె. హరిత



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 09: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలు, అధికారులు, సిబ్బంది సౌకర్యార్థం ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన కార్, మోటార్‌సైకిల్ పార్కింగ్ స్థలాన్ని జిల్లా కలెక్టర్ కె. హరిత బుధవారం ప్రారంభించారు. కలెక్టరేట్‌కు ప్రతిరోజు అనేక మంది ప్రజలు తమ సమస్యల పరిష్కారం, వివిధ పనుల నిమిత్తం వస్తుంటారని, వాహనాల నిలుపుదలకు ఇబ్బందులు తలెత్తకుండా ఈ ప్రత్యేక పార్కింగ్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్, రెవెన్యూ కలెక్టర్ ఎం. డేవిడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి. దత్తరావుతో పాటు వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వసతి గదులు లేక వర్షంలో తడుస్తున్న భక్తులు,బోనాలు





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపెల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం లో శ్రావణమాసం పురస్కరించుకొని ఆఖరి బుధవారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. మధ్యాహ్నం సమయంలో చెట్ల కింద వంటలు చేసుకునే సమయంలో వర్షం రావడంతో బోనాలు తడవకుండా పైన పరదలు పట్టుకొని భక్తులు నానా ఇబ్బందులు పడుతున్నారు.. ఆలయ అభివృద్ధిలో భాగంగా భక్తుల సౌకర్యార్థం ముందుగా వసతి గృహాలు నిర్మించాలని భక్తులు కోరుతున్నారు వర్షాకాలం వస్తే చాలు దేవస్థాన ఆవరణలో వంటలు చేసుకునే భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

## ఆసిఫాబాద్ జిల్లాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్....






**పోరు తెలంగాణ సెప్టెంబర్ 09: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అన్ని జిల్లాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర యువజన, పర్యాటక, సాంస్కృతిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, ప్రతి జిల్లాకు నోడల్ పర్యాటక అధికారిని నియమించాలని, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించారు. తాగునీరు, ఆహారం, రవాణా సౌకర్యం, మరుగుదొడ్లు, సీసీ కెమెరాలు, భద్రత, పార్కింగ్, పారిశుధ్యం వంటి సౌకర్యాలు మెరుగ్గా ఉండాలని, సినిమా చిత్రీకరణకు అనుకూల ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. రానున్న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, విద్యార్థులకు పోటీలు నిర్వహించాలని తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్, ట్రైనీ కలెక్టర్ జోస్తిన్ జోయిల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ కె. హరిత ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించి విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తామని, పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు తగిన వసతులు కల్పిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో టూరిజం శాఖ అధికారి అశ్వక్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అటవీ సంపద,వన్యప్రాణుల రక్షణకు చర్యలు బలోపేతం చేస్తున్నాం

డివిజనల్ ఫారెస్ట్ అధికారి టి. భార్గవ్ కుమార్.....





**పోరు తెలంగాణ సెప్టెంబర్ 09: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం అటవీ సంపద, వన్యప్రాణులు, సహజ పర్యావరణ పరిరక్షణకు అటవీ శాఖ ఆధ్వర్యంలో రక్షణ చర్యలను మరింత బలోపేతం చేస్తున్నట్లు కాగజ్‌నగర్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి టి. భార్గవ్ కుమార్ తెలిపారు. అటవీ ప్రాంతాల్లో అక్రమ చెట్ల నరికివేత, అటవీ భూముల ఆక్రమణ, వన్యప్రాణుల వేట తదితర అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు నిరంతర పెట్రోలింగ్, రక్షణ గస్తీ, వాహన తనిఖీలు, సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అటవీ సిబ్బంది ప్రతిరోజూ తమ పరిధిలోని ప్రాంతాలను పర్యవేక్షిస్తూ, అనుమానాస్పద కార్యకలాపాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట్ల కెమెరా ట్రాప్‌లు, మొబైల్ పెట్రోలింగ్, ఆధునిక సాంకేతిక పర్యవేక్షణ వినియోగించాలని సూచించారు. అటవీ సంపదకు నష్టం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వన్యప్రాణుల సంరక్షణలో భాగంగా వేట నిరోధక చర్యలు, నీటి వనరుల పర్యవేక్షణ, వన్యప్రాణుల కదలికల పరిశీలనకు డ్రోన్‌లు వినియోగించాలని డీఎఫ్ఓ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్, సిర్పూర్, కర్జెల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట్ ఎఫ్ఆర్ఓలతో పాటు డీఆర్ఓలు, ఎఫ్ఎస్ఓలు, ఎఫ్‌బీఓలు పాల్గొన్నారు.

## కృషి సఖీల శిక్షణలో భాగంగా కోసినీ రైతుల ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల సందర్శన



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 09: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం కృషి సఖీలకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణలో భాగంగా బుధవారం కాగజ్‌నగర్ మండలం కోసినీ గ్రామానికి చెందిన రైతులు వెంకటేశ్వర్లు, సురేష్ వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. వీరు గత సంవత్సరం నుంచి బీజామృతం, జీవామృతం వంటి సహజ వనరులను ఇంటి వద్దే తయారు చేసుకుంటూ రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వరి సాగు చేస్తున్నారు. సహజ వనరుల తయారీ విధానాన్ని సీఆర్‌పీలకు వివరించారు. అలాగే హెచ్‌డీపీఎస్ పద్ధతిలో సాగు చేస్తున్న పత్తి పొలాలు, ఆయిల్ పామ్ తోటలను కూడా చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకట్, వ్యవసాయ సహాయ సంచాలకులు మనోహర్, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ మధు, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, టెక్నికల్ అధికారి దీప్తితో పాటు 21 మంది సీఆర్‌పీలు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల నిర్వహణపై హిందూ ఉత్సవ సమితి సమావేశం

మండపాల నిర్వాహకులకు అండగా ఉంటాం.....

అధ్యక్షులు తాటి శ్రీనివాస్.....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 09: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం పటేల్ గార్డెన్స్‌లో నూతనంగా ఎన్నికైన హిందూ ఉత్సవ సమితి అధ్యక్ష, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం సమావేశం జరిగింది. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సదుపాయాలు, ఏర్పాట్లపై చర్చించారు.కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా సమితి పనిచేస్తుందని, పట్టణంలోని ప్రతి గణేష్ మండప నిర్వాహకులకు ఎలాంటి సమస్య వచ్చినా సమితి అండగా నిలుస్తుందని అధ్యక్షుడు తాటి శ్రీనివాస్ హామీ ఇచ్చారు.గణేష్ ప్రతిష్ఠాపన అనంతరం ఈ నెల 15న మండపాల నిర్వాహకులు, హిందూ బంధువులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా చర్యలు, ఏర్పాట్లపై నిర్వాహకుల సూచనలు స్వీకరించి పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి అరుణ్ లోయా, కోశాధికారి దెబ్బటి శ్రీనివాస్, హిందూ జాగరణ్ మంచ్ జిల్లా అధ్యక్షుడు శివ గౌడ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధుడికి కుటుంబ సభ్యులుగా నిలిచిన ఎండీఆర్ ఫౌండేషన్



**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 9 :** ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో రోడ్డుపై అనాథగా జీవిస్తున్న ఓ వృద్ధుడు నాలుగు రోజుల క్రితం మృతి చెందిన విషయం స్థానికుల ద్వారా పోలీసుల దృష్టికి వచ్చింది. పోలీసులు వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి సంబంధించిన కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరూ లేకపోవడంతో పోలీసులు ఎండీఆర్ ఫౌండేషన్‌ను సంప్రదించారు. అనాథలు, నిరాశ్రయులైన వారికి అండగా నిలుస్తూ, మానవతా దృక్పథంతో అంత్యక్రియలు నిర్వహిస్తున్న ఎండీఆర్ ఫౌండేషన్... ఈ వృద్ధుడిని కూడా తమ కుటుంబ సభ్యుడిగా భావించి ఈరోజు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించింది. మనిషి చివరి ప్రయాణంలో కూడా మానవత్వమే తోడుగా నిలవాలి అనే సంకల్పానికి ఎండీఆర్ ఫౌండేషన్ మరోసారి నిదర్శనంగా నిలిచింది.

## కొమురం భీమ్ ఆసిఫాబాద్ బీజేపీ కార్యాలయంలో "సేవా సంకల్ప్ అభియాన్" వర్క్‌షాప్



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 09: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవను పురస్కరించుకుని నిర్వహించే "సేవా సంకల్ప్ అభియాన్" కార్యక్రమాలపై బీజేపీ జిల్లా వర్క్‌షాప్ సమావేశం జిల్లా అధ్యక్షుడు ధోనీ శ్రీశైలం అధ్యక్షతన, జిల్లా కన్వీనర్ కోవ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వివిధ సేవా, సాంస్కృతిక, చైతన్య కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. అభియాన్‌లో భాగంగా చేపట్టనున్న ప్రధాన కార్యక్రమాలు: లబ్ధిదారుల ఇళ్లలో "ఆశీస్సుల దీపం" వెలిగించడం; విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు; "సేవా గాథ" వీధి నాటకాలు; అంగన్వాడీ ఉత్సవాలు, అంగన్వాడీ–ఆశా కార్యకర్తల సత్కారం; లబ్ధిదారుల విజయగాథలతో వీడియో రీల్స్; జిల్లా అభివృద్ధి ప్రాజెక్టుల ప్రచారం; బైక్ ర్యాలీలు, పాదయాత్రలతో "సేవా జ్యోతి యాత్ర"; రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం వంటి సేవా కార్యక్రమాలు; మరియు ప్రతి నియోజకవర్గం, మండల స్థాయిలో "సేవా సేతు" కేంద్రాల ఏర్పాటు ద్వారా కేంద్ర పథకాలపై అవగాహన, లబ్ధిదారుల నమోదు. ఈ వర్క్‌షాప్‌లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు అరిగేల మల్లికార్జున్, రాపర్తి ధనుంజయ్‌తో పాటు జిల్లా పదాధికారులు, రాష్ట్ర నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భవాని మాత,ఎల్లమ్మ తల్లి బోడగుట్ట జాతరకు సర్వం సిద్ధం





భక్తుల రాకకు విస్తృత ఏర్పాట్లు.పటిష్ఠ పోలీసు బందోబస్తు....

జాతర ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన సర్పంచ్ బాపూజీ, సీఐ వేణుగోపాల్, ఎస్సై మహేందర్....

**పోరు తెలంగాణ సెప్టెంబర్ 09: కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని సరండి గ్రామపంచాయతీ పరిధిలోని సరండి గ్రామంలో శుక్రవారం నిర్వహించనున్న భవాని మాత, ఎల్లమ్మ తల్లి బోడగుట్ట జాతర మహోత్సవానికి సర్వం సిద్ధమవుతోంది. జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుంచి మాత్రమే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. జాతరను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, స్థానికులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. సర్పంచ్ మొహార్లే బాపూజీ అధ్యక్షతన బుధవారం జాతర ప్రాంగణాన్ని సీఐ వేణుగోపాల్, ఎస్సై మహేందర్ క్షుణ్ణంగా పరిశీలించారు. జాతర సందర్భంగా భక్తుల రద్దీ ఏ విధంగా ఉండనుంది, వాహనాల రాకపోకలు ఎలా నిర్వహించాలి, జాతర ప్రాంగణంలో భద్రతా పరిస్థితులు తదితర అంశాలను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై చర్చించారు.

**భద్రతకు పెద్దపీట**

జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేసినట్లు సీఐ వేణుగోపాల్, ఎస్సై మహేందర్ తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన ప్రాంతాల్లో పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. జాతర సమయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జాతర ప్రాంగణంలో భక్తుల కదలికలను పర్యవేక్షిస్తూ, ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా పోలీసులు అప్రమత్తంగా ఉంటారని తెలిపారు. వాహనదారులు కూడా పోలీసుల సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు.

**భక్తులకు అన్ని సౌకర్యాలు**

ఈ సందర్భంగా సర్పంచ్ మొహార్లే బాపూజీ మాట్లాడుతూ.. భవాని మాత, ఎల్లమ్మ తల్లి జాతరకు మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే ప్రతి భక్తుడు ప్రశాంతంగా అమ్మవార్లను దర్శించుకుని, తన మొక్కులు చెల్లించుకుని సంతోషంగా తిరిగి వెళ్లేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జాతర కేవలం ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాకుండా గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. గ్రామస్థులు, యువత, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో జాతర ఏర్పాట్లలో భాగస్వాములవుతున్నారని తెలిపారు.

**భక్తిశ్రద్ధలతో జాతర**

భవాని మాత, ఎల్లమ్మ తల్లి బోడగుట్ట జాతరకు భక్తుల్లో ప్రత్యేకమైన విశ్వాసం ఉందని సర్పంచ్ మొహార్లే బాపూజీ పేర్కొన్నారు. తమ కుటుంబాల్లో శుభకార్యాలు, ఇతర సందర్భాల్లో అమ్మవార్లను మొక్కుకుని జాతర సమయంలో మొక్కులు చెల్లించుకునేందుకు అనేక మంది భక్తులు వస్తుంటారని తెలిపారు. అమ్మవార్ల ఆశీస్సులు పొందేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. శుక్రవారం జరిగే జాతర మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించి, భవాని మాత, ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి జాతరకు హాజరై మొక్కులు చెల్లించుకోవాలని కోరారు.

**తండోపతండాలుగా తరలిరావాలని పిలుపు**

బోడగుట్ట జాతర సందర్భంగా సరండి గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొననుంది. భక్తుల రాకతో జాతర ప్రాంగణం కిటకిటలాడే అవకాశం ఉండటంతో ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు గ్రామపంచాయతీ వర్గాలు తెలిపాయి. తండోపతండాలుగా భక్తకోటి ప్రజానీకం తరలివచ్చి భవాని మాత, ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకోవాలని సర్పంచ్ మొహార్లే బాపూజీ కోరారు. జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**సమన్వయంతో ఏర్పాట్లు**

జాతర విజయవంతానికి పంచాయతీ పాలకవర్గం, పోలీసు శాఖ, సిబ్బంది, స్థానికులు సమన్వయంతో పనిచేస్తున్నారు. జాతర ప్రాంగణంలో ఏర్పడే రద్దీని నియంత్రించడంతో పాటు భక్తులకు అవసరమైన సహాయం అందించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండనున్నారు. భక్తుల భద్రత, ప్రశాంతతకు ప్రాధాన్యతనిస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు కూడా తమ వంతు బాధ్యతగా క్రమశిక్షణ పాటించి, పోలీసు సిబ్బంది మరియు నిర్వాహకులకు సహకరిస్తే జాతర మరింత ప్రశాంతంగా, విజయవంతంగా జరుగుతుందని వారు పేర్కొన్నారు.

**ఏర్పాట్లపై సంతృప్తి**

జాతర ప్రాంగణాన్ని పరిశీలించిన పోలీసు అధికారులు పలు సూచనలు చేశారు. భక్తుల రాకపోకలు సులభంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రద్దీ సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాతరలో పాల్గొనే ప్రజల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. సర్పంచ్ మొహార్లే బాపూజీ మాట్లాడుతూ.. జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చివరి వరకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తామని తెలిపారు. భవాని మాత, ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో జాతర మహోత్సవం ఘనంగా, ప్రశాంతంగా జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ మొహార్లే బాపూజీ, సీఐ వేణుగోపాల్, ఎస్సై మహేందర్, పంచాయతీ కార్యదర్శి సోనం, ఉప సర్పంచ్ గుర్నులే డోడ్డజి (బాపన్), వార్డు సభ్యులు విజయ్, రమాదేవి, మహేశ్వరి, సీనియర్ మెట్ రాజ్‌కుమార్, స్థానికులు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# రోస్టర్ పాయింట్ 22 సవరణ చేయాలి

గ్రూప్ త్రీ కి న్యాయం చేయండి.....

కొమురం భీం జిల్లా తెలంగాణ మాల మహానాడు కమిటీ వినతి.





**ఫోరు తెలంగాణ సెప్టెంబర్ 09: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కాగజ్ నగర్:తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రిజర్వేషన్ విధానంలో ఎస్సీ గ్రూప్-3 (మాల మరియు 25 ఇతర కులాలు) కు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆ వర్గానికి చెందిన నిరుద్యోగ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు కాగజ్నగర్ సబ్ కలెక్టర్ కు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ మాల మహానాడు కాగజ్నగర్ సబ్ కలెక్టర్ కు, మరియు నయాబ్ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. 2025 ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎస్సీ గ్రూప్-3 కి 5 శాతం రిజర్వేషన్ కేటాయించడం జరిగింది. అని అన్నారు.అయితే ఈ గ్రూపునకు మొదటి రోస్టర్ పాయింట్ నెంబర్ 22 గా ఉంది. తర్వాత 41, 62, 77 మరియు 91వ పాయింట్లుగా ఉన్నాయి. అంటే ప్రభుత్వ నియామక నోటిఫికేషన్ లో 20 ఉద్యోగాలు దాటిన తర్వాత కానీ తొలి అవకాశం రాదు. రోస్టర్ పాయింట్ నెంబర్ 22 వరకు ఎలాంటి వెయిటేజీ లేదు. పైకి 5 శాతం రిజర్వేషన్ ఉన్నట్లు కనిపిస్తున్నా ఆచరణలో ప్రాతినిధ్యం లభించడం లేదని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని కులాలకు మొదటి 20 రోస్టర్ పాయింట్ల లోపే ప్రాతినిధ్యం కల్పించారని, కానీ ఎస్సీ గ్రూప్-3 లో ఉన్న మాలతో సహా 25 కులాలకు మాత్రం మొదటి 20 పాయింట్ల లోపు ఒక్క అవకాశం కూడా కల్పించలేదని తెలిపారు. ఇప్పటివరకు విడుదలైన అన్ని నోటిఫికేషన్లలో ఎస్సీ గ్రూప్-3 వారికి ప్రాతినిధ్యం కేవలం 2.8 శాతం మాత్రమే లభించిందని ఆందోళన వ్యక్తం చేశారు.

వారి ప్రధాన డిమాండ్లు:

1) ఎస్సీ గ్రూప్ 3 లోని కులాలకు మొదటి 20 పాయింట్ల లోపు 2 రోస్టర్ పాయింట్లను కేటాయించాలి.

2) రోస్టర్ పాయింట్లను సరిచేసిన (తీవష్ఱటఎ) తర్వాత మాత్రమే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, నోటిఫికేషన్లు చేపట్టాలి.

3) జనరల్ రిక్రూట్మెంట్ లో మరియు తక్కువ ఉద్యోగాలు ఉన్న చోట్ల షార్టర్ రోస్టర్ పాయింట్ల విధానాన్ని అమలు చేయాలి.

ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని, ఈ విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు. పరుస వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకటేష్, సలహాదారులు ముల్కల సుభాష్ (రిటైర్డ్ ఎమ్మార్వో) జిల్లా సంయుక్త కార్యదర్శి కడారి శ్రీనివాస్ , మరియు ముత్తునూరి ప్రకాష్, గాదె సురేష్, మేకల క్రాంతి పరుస వినయ్, పరుస అరవింద్ పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలు, సామరస్యంతో ఉత్సవాలు నిర్వహించాలి డీసీపీ బి.రాంరెడ్డి



**ఫోర్ తెలంగాణ న్యూస్// పెద్దపల్లి :** వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు పెద్దపల్లి పోలీసుల ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో వినాయక ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి,పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, పెద్దపల్లి సీఐ కె. ప్రవీణ్ కుమార్ పాల్గొని ఉత్సవాల నిర్వహణ,భద్రతా ఏర్పాట్లు,ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై ఉత్సవ కమిటీ సభ్యులతో చర్చించారు.

**ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా అనుమతి పొందాలి**

వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా అనుమతి పొందాలని అధికారులు సూచించారు. ఇతర ప్రభుత్వ శాఖల నుంచి అవసరమైన అనుమతులు తీసుకోవడంతో పాటు,ఆయా శాఖలు సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ప్రతి దశలోనూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు పోలీస్ శాఖతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని సూచించారు.

**మండపాల వద్ద భద్రతకు ప్రాధాన్యం**

ప్రతి వినాయక మండపం వద్ద నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. మండపాల వద్ద పార్కింగ్,ట్రాఫిక్ నియంత్రణ,విద్యుత్ భద్రత, అగ్నిప్రమాదాల నివారణ,మహిళలు , చిన్నారుల భద్రత వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యుత్ కనెక్షన్లు,వైరింగ్ విషయంలో సంబంధిత శాఖల సూచనలు,భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

**ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చర్యలు**

ఉత్సవాల సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా నిర్వాహకులు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర వాహనాలు వెళ్లేందుకు ఎల్లప్పుడూ మార్గం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.

**డీజేలు, అధిక శబ్దం, అసాంఘిక చర్యలకు దూరంగా ఉండాలి**

వినాయక ఉత్సవాల సందర్భంగా డీజేలు, అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్ వినియోగం, అసభ్యకర కార్యక్రమాలు, మద్యం సేవించి గందరగోళం సృష్టించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని డీసీపీ బి. రామ్ రెడ్డి స్పష్టం చేశారు. ఉత్సవాలు భక్తి, శాంతి, సామరస్యానికి ప్రతీకగా నిలిచేలా అన్నివర్గాల ప్రజలు పరస్పరం సహకరించుకోవాలని కోరారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే నిర్వాహకులు స్వయంగా స్పందించకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

**ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన ప్రాధాన్యత**

"ప్రజల భద్రతే పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యం. వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలా సహకరిస్తుంది. నిర్వాహకులు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ నిబంధనలను పాటించి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని డీసీపీ బి.రామ్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ కె.ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు నరేష్, మధుకర్,నరేష్, వినాయక ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగును తెలుగులో రాయలేమా?




మాతృ భాష.. అమ్మ భాష.. మదర్ టంగ్.. ఎలా చెప్పినా, ఏ భాషలో చెప్పినా సొంత భాష ప్రాధాన్యం ఉండి తీరుతుంది. తెలంగాణ తల్లి/ తెలుగు తల్లి అనగానే భావోద్విగ్నంగా ముడిపడతాం. పడాలి కూడా. భాసించేది భాష. అంటే వెలిగేది, వెలుగును పంచేది. అంటే నిజమైనవెలుగు గురించి చెప్పాలన్నా కాంతిమంతంగా వెలిగే భాష లేకపోతే సాధ్యం కాదన్నమాట.

**అందుకే మండే సూర్యుడి వెలుగును**
**సంకేతిస్తూ భాస్కరుడు అంటున్నాం.**
**మాట కూడా అంతటి సూర్యుడికి**

తక్కువేమీ కాదని భాష అంటున్నాం.మాట్లాడే భాష, రాసే భాష, మాండలిక భాష, ప్రామాణిక భాష, భాషా భేదాలు, భాషా భాగాలు, భాషా శాస్త్రం, భాషోత్పత్తి శాస్త్రం, మెదడు-భాష, భాష-ఆలోచనలు, భాష- సృజనాత్మకత, భాష- అభివృద్ధి%ౌ% ఇవన్నీ చాలా లోతైన అంశాలు. ఏ కొద్ది మందికో తప్ప ఎవరికీ పట్టవు. భారతదేశంలో మాతృభాష పరిరక్షణలో తమిళుల స్ఫూర్తి, పట్టుదల ఇంకెవరికీ అబ్బలేదు. అది వారి రక్తంలో అణువణువునా ఉన్నది. మన రక్త పరీక్షల్లో లేదని తేలింది. ఇంకొన్నేళ్లకు తెలుగుభాష అంతరించిపోతుందని కొందరు అనవసరంగా భయపెడతారు. ఇంత ప్రామాణికమైన లిపి, వాడుక ఉన్న తెలుగు భాష అంతరించిపోదు. ప్రఖ్యాత భాషా శాస్త్రవేత్త భద్రిరాజు కృష్ణమూర్తి లాంటివారు 50 ఏండ్ల కిందటే అంచనా వేసినట్టు కనీసం చివర క్రియాపదం ఒంటికాలి మీద అయినా తెలుగు బతికి ఉంటుంది. 'ట్రైన్ లేట్‌గా వచ్చింది. బ్యాంక్ బ్యాలెన్స్ అయిపోయింది. డోర్ ఓపెన్ కాలేదు. కార్ స్పీడ్‌గా వెళ్లింది' ఇలా మనం రోజువారీ వ్యవహారంలో అద్భుతమైన తెలుగు మాట్లాడుతున్నామనుకుంటున్న తెలుగులో ముప్పాతిక భాగం తెలుగు కాదు. 'ట్రైన్ ఈజ్ లేట్. దేర్ ఈజ్ నో బ్యాలెన్స్. డోర్ ఈజ్ నాట్ ఓపెనింగ అని మాట్లాడితే బాధపడాలి కానీ-చివర క్రియా పదంలో అయినా తెలుగుభాష వాడుతున్నందుకు అసలు మనల్ని మనమే అభినందించుకోవాలి. ముప్పాతిక భాగం భాష చచ్చి, పాతిక భాగమే బతుకుతున్నదని బాధపడటం దండుగ. ఆ మాత్రం అయినా బతికిస్తున్నాం కదా అనుకుంటే పండుగ. తెలుగు భాషలో ఒత్తులు నేటితరానికి పెద్ద సమస్య. భాషా పండితులు, మేధావులు, శ్రేయోభిలాషులందరూ ఆలోచించి అసలు ఒత్తులే లేని తెలుగు భాషను ఆవిష్కరించడానికి ప్రయత్నించాలి. ఒత్తులు పలకలేని యాంకర్లను సానుభూతితో అర్థం చేసుకోవాలే గానీ, వారిని సంస్కరించడానికి ప్రయత్నించకూడదు. ఒత్తులు రాయలేనివారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. పూర్తిగా ఇంగ్లిషులో రాయడంతో పోలిస్తే ఒత్తుల్లేకుండా అయినా తెలుగులో రాస్తున్నవారు దేవుళ్లతో సమానం. ఒత్తలేని జాతిని పొత్తిళ్లలో పెట్టుకొని కాపాడుకోవాలి.

'భావం ప్రధానం కానీ, భాష ప్రధానం కాదు' అన్న ఆధునికుల సిద్ధాంతాన్ని భాషా శాస్త్రవేత్తలు నిండు మనసుతో, నిర్మాణాత్మక దృష్టితో, వాస్తవ స్థితిగతుల నేపథ్యంలో అంగీకరించాలి. తెలుగు భాష అంతరించకపోవచ్చు కానీ, తెలుగు లిపి మాత్రం కచ్చితంగా అంతరించిపోయే ప్రమాదం ఉన్నది. దానికి మనమే కారణం. కానీ, మనం ఒప్పుకోం. సినిమా పాటలు విడుదల చేసినా.. భాష తెలుగే అయినా ఇంగ్లీషు లిపిలోనే ఉంటాయి. నెమ్మదిగా తెలు గు భాషను ఇంగ్లీషు లిపిలో రాయడం ఆచారం, పద్ధతి, ఫ్యాషన్‌గా అలవాటు చేశారు. మొన్నటిదాకా ఈ 'లిపి హత్యా' నేరాలు సినిమావారే చేసేవారు. ఇప్పుడు వారికి వాణిజ్య ప్రకటన లూ తోడయ్యాయి. 'మా తాజా కూరలే కొనండి' అన్న పిలుపును.. %మీఖ్ ఖుయిఖ నెబతీఖశ్రీవ నెశీఖుఅఎఱ% అని ఇం గ్లిష్ లిపిలోనే అఘోరించాలి. పొరపాటున తెలుగు లిపి లో రాస్తే%ౌ% పాత రాతియుగపు గుహల్లో చెకుముకి రాళ్ల ను రాజేసి వంట చేసుకునే ఆదిమ మానవులు అనుకుంటారన్న పరమ నాగరిక ఆలోచన అయినా ఉండి ఉం డాలి!







# చెన్నూర్ లో విద్యార్థినులకు హెచ్ పి వి వ్యాక్సిన్ పై అవగాహన





**పోరు తెలంగాణ మంచిర్యాల సెప్టెంబర్ 9 :** చెన్నూర్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ (గర్ల్స్ ), ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ (ఎ ఎ ఎఫ్ ఎ) ఆధ్వర్యంలో హెచ్ పి వి వ్యాక్సిన్ పై అవగాహన కల్పించారు. సినీ హీరో అల్లు అర్జున్ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా కరపత్రాలు పంపిణీ చేస్తూ విద్యార్థులకు వ్యాక్సిన్ ప్రాముఖ్యతను వివరిస్తున్నామని వారు తెలిపారు. సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుంటామని ఎ ఎ ఎఫ్ ఎ, సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అంజి యాదవ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రెసిడెంట్ అక్బర్, చెన్నూర్ అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బజ్జూరి వినయ్, టౌన్ ప్రెసిడెంట్ అల్లు అభి, బద్రి, బత్తుల వేణు, బన్నీ శ్రావణ్, రఘు, తగరం లోకేష్ పాల్గొన్నారు.

# పోచంపాడ్ టీ జీ ఆర్ ఎస్ బాలికల వసతి గృహంలో వైద్య శిబిరం



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** మెండోర మండలంలోని పోచంపాడ్ లోని టీ జీ ఆర్ ఎస్ బాలికల వసతి గృహంలో వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ మద్దుల రాకేష్,మెడికల్ ఆఫీసర్, విద్యార్థినులను ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనారోగ్యంతో ఉన్న విద్యార్థినులను పరీక్షించి చర్మవ్యాధులు,గాయాలు,జ్వరం, జలుబు తదితర సమస్యలకు అవసరమైన మందులను అందించారు. అలాగే కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం మరియు సరైన హ్యాండ్ వాష్ విధానంపై విద్యార్థినులకు ఆరోగ్య అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ మరియు నర్సింగ్ ఆఫీసర్ శ్వేత పాల్గొన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు.

# కోనేరు కోనప్పపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

అభివృద్ధిపై మాట్లాడకుండా వ్యక్తిగత విమర్శలు సరికాదు....

బీఆర్ఎస్ నేత సంతోష్ గౌడ్....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 09: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిది :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు కోనేరు కోనప్పపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభగౌని సంతోష్ గౌడ్ హెచ్చరించారు. దహెగాం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ప్రజా సమస్యలు, అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. కోనేరు కోనప్ప హయాంలో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు జరిగాయని, పెద్దవాగుపై రెండు, ఎర్రవాగుపై రెండు వంతెనలు నిర్మించారని పేర్కొన్నారు. రాజకీయ విమర్శలు సహజమేనని, అయితే వ్యక్తిగత దూషణలకు దిగడం రాజకీయ సంస్కారం కాదన్నారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో ప్రతిపక్ష నాయకులను ఇష్టానుసారంగా విమర్శిస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారని అన్నారు. ఇకనైనా వ్యక్తిగత విమర్శలు పక్కనపెట్టి ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై మాట్లాడాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక

విద్యార్థులకు కాళోజీ స్ఫూర్తి

ప్రజాకవి కాళోజీకి ఘన నివాళి





**పోరు తెలంగాణ నెక్కొండ, సెప్టెంబర్ 9 :** అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెలుగు పండితులు సాంబారి వెంకట్రాజ్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ భాష సౌందర్యాన్ని, మాండలిక గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు కాళోజీ అని అన్నారు. "ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక" అనే నినాదంతో ప్రజా సమస్యలపై తన కలంతో నిరంతరం పోరాడిన ధీశాలి కాళోజీ అని కొనియాడారు. అన్యాయాన్ని ప్రశ్నించే గొంతుకగా నిలిచిన కాళోజీ జయంతిని భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు. విద్యార్థులు ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా మాతృభాషను మరువవద్దని, తెలంగాణ భాష, సంస్కృతి సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని సూచించారు. కాళోజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సామాజిక స్పృహతో, అన్యాయాన్ని ఎదిరించే తత్వంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, భూలక్ష్మి, వెంకట్రాం, దయాకర్, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏందిరా సామి బేకరీనా..? కెమికల్ దుకాణమా? అధికారుల సోదాల్లో షాకింగ్ సీన్!




ఉప్పల్‌లోని SLV బెంగళూరు అయ్యంగార్ బేకరీపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించి షాకింగ్ నిజాలు వెల్లడించారు. కాలం చెల్లిన ఆహార పదార్థాలు, నిషేధిత సింథటిక్ ఫుడ్ కలర్స్ వాడకం, అపరిశుభ్ర వాతావరణం గుర్తించారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్న ఈ ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ ఘటన ఆహార భద్రత ప్రాముఖ్యతను మరోసారి గుర్తుచేసింది. హైదరాబాద్: మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఉప్పల్‌లో ఆహార కల్తీ, ఆహార భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై స్పెషల్ ఆపరేషన్ టీమ్ (SOT) అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు M-FAST, SOT ఉప్పల్ బృందాలు భరత్‌నగర్ కాలనీలోని ూూం బెంగళూరు అయ్యంగార్ బేకరీపై తనిఖీలు చేపట్టాయి. దాడుల్లో బేకరీలో గడువు ముగిసిన ఆహార పదార్థాలు వినియోగిస్తున్నట్లు, బేకరీ ఉత్పత్తుల తయారీలో సింథటిక్ ఫుడ్ కలర్స్ ఉపయోగిస్తున్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు. అంతేకాకుండా బేకరీ పరిసరాలను అపరిశుభ్రమైన పరిస్థితుల్లో నిర్వహిస్తున్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి కెంపేగౌడ దేవరాజ్ నవీన్ అనే వ్యక్తిని అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. తనిఖీల సందర్భంగా పలు గడువు ముగిసిన, లేబుల్ లేని, సింథటిక్ ఫుడ్ కలర్, ఇతర ఆహార తయారీ పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటిలో బ్లూ స్టార్ సింథటిక్ ఫుడ్ కలర్స్ 3 బాక్సులు (500 గ్రాముల చొప్పున), గడువు ముగిసిన దీుఎవతీంజఅశ్రీశ్రీవ జశీశ్రీశీబతీఎఅర్ లిక్విడ్ ఫుడ్ కలర్స్ 5 బాటిళ్లు (500 గ్రాముల చొప్పున), Bush Sweet Orange ఫుడ్ ఫ్లేవర్స్ 500 గ్రాముల బాటిల్, లేబుల్ లేని సింథటిక్ ఫుడ్ కలర్ బాటిళ్లు 7 (50 గ్రాముల చొప్పున) ఉన్నాయి. అలాగే మరో 3 చిన్న బాటిళ్ల గడువు ముగిసిన Bakersville Colourmist లిక్విడ్ ఫుడ్ కలర్స్, Real Fruit Power Guava 1 లీటర్ బాటిల్, సుమారు 1 కిలో Pillsbury Cake Mix, 5 కిలోల జబర్ N Crumb Powder, 1 కిలో Diamond Cake Improveతీను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇవే కాకుండా జశ్రీఖుంంఅష ఫుడ్ కలర్ ఫ్లేవర్స్ 2 బాటిళ్లు, 2.5 కిలోల Goodrich Glaze Cake Improver బాక్స్‌ను కూడా తనిఖీల్లో గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. బేకరీలో ఆహార తయారీకి ఉపయోగించే పదార్థాల నిల్వ, వాటి గడువు, లేబులింగ్, పరిశుభ్రత వాతావరణం చూసి అధికారులు షాక్ అయ్యారు. గడువు ముగిసిన పదార్థాలు, సింథటిక్ ఫుడ్ కలర్స్ వినియోగం వంటి అంశాలను పరిశీలిస్తున్నారు. సంబంధిత ఆహార భద్రతా నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రజలకు విక్రయించే ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత విషయంలో నిబంధనలు పాటించాల్సిన అవసరాన్ని ఈ దాడి మరోసారి స్పష్టం చేస్తోంది. స్వాధీనం చేసుకున్న పదార్థాలను తదుపరి పరీక్షలు, అధికారిక విచారణ కొనసాగుతోంది. దర్యాప్తు పూర్తయిన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

# రేషన్ కార్డు ఈకేవైసీ ఇంకా పూర్తి చేయలేదా..? ఈ యాప్‌లో ముఖం చేపిస్తే చాలు సెకన్లలోనే అంతా పినిష్



మీకు రేషన్ కార్డు ఉందా.. అయితే ఈకేవైసీ పూర్తి చేయడం అనేది తప్పనిసరి. లేకపోతే మీరు రేషన్ పొందటంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముంది. రేషన్ కార్డులో ఎవరి పేర్లు అయితే ఉన్నాయో.. వారందరూ కేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలి. కేంద్రం దీనిని తప్పనిసరి చేసింది. రేషన్ కార్డు ఉన్నవారు తమ ఈకేవైసీని పూర్తి చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. రేషన్ కార్డుల్లో దుర్వినియోగాన్ని అరికట్టడం, బ్లాక్ మార్కెటింగ్‌ను అడ్డుకోవడం, నిజమైన లబ్ధిదారులకు మాత్రమే రేషన్ అందేలా చేయడంలో భాగంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈకేవైసీ పూర్తి చేసేందుకు మీరు రేషన్ షాపుల చుట్టూ తిరగాల్సిన పని లేదు. రేషన్ డీలర్ల అవసరం కూడా లేదు. ఇందుకోసం ఏ ప్రభుత్వ కార్యాలయం చుట్టూ కూడా తిరగాల్సిన పని లేదు. ఇంట్లోనే ఉండి మొబైల్ ద్వారా ఈ ప్రక్రియ సులువుగా పూర్తి చేయవచ్చు. ఈ విషయం చాలామంది తెలియక రేషన్ షాపుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. కొంతమంది మీ సేవ కేంద్రాల చుట్టూ కేవైసీ కోసం తిరుగుతుంటారు. ఆ అవసరం లేకుండా మొబైల్ ద్వారా రెండు నిమిషాల్లోనే కేవైసీ పూర్తి చేసుకోవచ్చు.

ఈ యాప్ ఒక్కటి ఉంటే చాలు

కేంద్ర ప్రభుత్వం మేరా రేషన్ అనే యాప్ అందుబాటులోకి తెచ్చింది. యాప్‌లో మీ రేషన్ కార్డుకు సంబంధించిన వివరాలతో పాటు కేవైసీ కూడా కంప్లీట్ చేయవచ్చు. మీ రేషన్ కార్డు డిజిటల్ కాపీ డౌన్ లోడ్ చేసుకోవడం, మార్పులు, చేర్పులు చేసుకోవడం, ఇప్పటివరకు ఎంత రేషన్ తీసుకున్నారనే వివరాలు తెలుసుకునే సదుపాయం ఉంది. మీరు కేవైసీ ఇదే యాప్ ద్వారా చేసుకోచ్చు. మేరా రేషన్ యప్, ఆధార్ ఫేస్ ఆర్డీ యాప్ ఉంటే సరిపోతుంది. గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఈ రెండు యాప్స్‌ను డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

రేషన్ కార్డు ఈకేవైసీ పూర్తి చేయడం ఎలా..?

మేరా రేషన్ యాప్ డౌన్ లోడ్ చేసుకోండి

యాప్ ఓపెన్ చేశాక మీ రాష్ట్రాన్ని ఎంచుకోండి

అనంతరం మీ రేషన్ కార్డు నెంబర్, క్యాప్చా నమోదు చేయండి

ఆధార్ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేయండి

ఆ తర్వాత ఆధార్ ఫేస్ ఆర్డీ యాప్ సాయంతో మీ ఫేస్ కెమెరా స్క్రీన్‌కు చూపించండి

కళ్లు బ్లింక్ చేయడం ద్వారా స్కాన్ సులువుగా పూర్తవుతుంది

ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత స్క్రీన్‌పై సక్సెస్ అని కనిపిస్తే మీ కేవైసీ పూర్తయినట్లు అర్థం చేసుకోవచ్చు.

ఆఫ్‌లైన్ ద్వారా చేసుకోవడం ఎలా..?

మీ సమీపంలోని ఏదైనా రేషన్ షాపుకు వెళ్లి మీ రేషన్ కార్డు అందించండి. డీలర్ వద్ద ఉండే బయోమెట్రిక్ మెషిన్ ద్వారా మీ వేలిముద్రలు అందించడం వల్ల ఈకేవైసీ పూర్తవుతుంది. అలాగే సమీపంలోని మీ సేవా కేంద్రానికి వెళ్లి అయినా పూర్తి చేయవచ్చు. రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతీఒక్కరూ ఈ ప్రక్రియను పూర్తి చేయాలి.

# మీ ఆధార్‌లో ఏయే వివరాలు అప్డేట్ చేశారో మర్చిపోయారా..? డోంట్ వర్రీ సెకన్లలోనే తెలుసుకోండిలా



ఆధార్ కార్డులో ఏయే వివరాలు అప్డేట్ చేశారనే విషయాలు మీరు మర్చిపోయారా.. డోంట్ వర్రీ.. మీరు ఆన్‌లైన్‌లో సులువుగా తెలుసుకోవచ్చు. ఈ మేరకు యూఐడీఏఐ ఆన్‌లైన్ ద్వారా చెక్ చేసుకునే సౌకర్యం అందుబాటులోకి తెచ్చింది. కొన్ని నిమిషాల్లోనే మీరు చెక్ చేసుకోవచ్చు. ఆధార్ కార్డులో ఏమైనా వివరాలు తప్పుగా ఉంటే వినియోగదారులు అప్డేట్ చేసుకుంటూ ఉంటారు. మొబైల్ నెంబర్, అడ్రస్, పేరు, తల్లిదండ్రుల పేర్లు, ఫొటో, ఈమెయిల్, బయోమెట్రిక్ వివరాలు లాంటివి మార్చుకుంటూ ఉంటారు. వివరాలు అప్డేట్ అయ్యాక ఆ వివరాలతో కొత్త ఆధార్ మీకు యూఐడీఏఐ జారీ చేస్తుంది. మీరు ఇప్పటివరకు ఏయే వివరాలు అప్డేట్ చేసుకున్నారనే విషయాలు ఆన్‌లైన్ ద్వారా సులువుగా తెలుసుకోవచ్చు. అంతేకాదు ఆ వివరాలను డౌన్ లోడ్ కూడా చేసుకునే వెసులుబాటు యూఐడీఏఐ కల్పిస్తోంది. ఆధార్ అప్డేట్ హిస్టరీ ఆప్షన్ ద్వారా తెలుసుకోవచ్చు. ఈ ప్రక్రియ ఎలా అనేది చూద్దాం. మీ ఆధార్ కార్డుకు సంబంధించిన ప్రతీ సమాచారాన్ని యూఐడీఏఐ రికార్డ్ చేస్తూ ఉంటుంది. ఆధార్ ద్వారా మీరు చేసే ప్రతీ పని రిజిస్టర్ అవుతూ ఉంటుంది. ఆధార్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు యూఐడీఏఐ ఈ నిర్ణయం తీసుకుంది. మీరు ఆధార్ ఎక్కడెక్కడ ఉపయోగించారనే వివరాలతో పాటు ఇప్పటివరకు ఏయే వివరాలు అప్డేట్ చేశారనే హిస్టరీ తెలుసుకోవచ్చు. చాలామంది వివరాలను అప్డేట్ చేసుకున్న తర్వాత ఎప్పుడు అప్డేట్ చేసుకున్నామనేది మర్చిపోతారు. దీని వల్ల ఆధార్ అప్డేట్ హిస్టరీని తెలుసుకోనే అవకాశం కల్పిస్తున్నారు. డేట్ ఆఫ్ బర్త్, పేరు, మొబైల్ నెంబర్, ఈమెయిల్ ఇలా ఏది అప్డేట్ చేసుకున్నాక కూడా తెలుసుకోవచ్చన్నమాట.

ఆధార్ అప్డేట్ హిస్టరీ తెలుసుకోవడం ఎలా..?

https://uidai.gov.in/en పోర్టల్‌లోకి వెళ్లాలి

ఆ తర్వాత మై ఆధార్ అనే ఆప్షన్ ఎంచుకోవాలి

అనంతరం అప్డేట్ మై ఆధార్ కేటగిరీలోకి వెళ్లాలి

అందులో ఆధార్ అప్డేట్ హిస్టరీ ఆప్షన్ సెలక్ట్ చేసుకోవాలి

అక్కడ మీకు రెండు ఆప్షన్లు కనిపిస్తాయి. ఆధార్ నెంబర్ లేదా వర్చువల్ ఐడీ అనే ఆప్షన్లు ఉంటాయి

ఆధార్ నెంబర్ లేదా వర్చువల్ ఐడీ నమోదు చేయండి

# దుబాయ్ వెళ్లాలనుకుంటున్నారా? ఈ 5 ఏళ్ల వీసా వివరాలు తెలుసుకుంటే చాలు!




దుబాయ్‌కు తరచూ పర్యటనలు చేసే వారికి 5 ఏళ్ల మల్టిపుల్-ఎంట్రీ టూరిస్ట్ వీసా ఉపయోగకరమైన ఆప్షన్‌గా ఉంటుంది. ఈ వీసాతో ప్రతి ప్రయాణానికి కొత్తగా సాధారణ టూరిస్ట్ వీసా కోసం దరఖాస్తు చేయాల్సిన అవసరం ఉండదు. ముఖ్యంగా కుటుంబ సభ్యులను కలవడానికి, తరచుగా పర్యాటక ప్రయాణాలు చేయడానికి లేదా ఏడాదిలో పలుమార్లు దుబాయ్ వెళ్లేవారికి ఇది సౌకర్యంగా ఉండొచ్చు. ఈ వీసా ఐదేళ్ల పాటు చెల్లుబాటు అవుతుంది. ఈ వీసాకు కొన్ని ముఖ్యమైన అర్హతలు, పత్రాలు అవసరం. కనీసం ఆరు నెలల చెల్లుబాటు ఉన్న పాస్‌పోర్ట్, వ్యక్తిగత ఫొటో, ఖూజులో చెల్లుబాటు అయ్యే ఆరోగ్య బీమా, రిటర్న్ టికెట్‌తో పాటు గత ఆరు నెలల బ్యాంక్ స్టేట్‌మెంట్ అవసరమవుతుంది. ఖూజు ప్రభుత్వ సమాచారం ప్రకారం గత ఆరు నెలల కాలంలో కనీసం 4,000 అమెరికన్ డాలర్లకు సమానమైన బ్యాంక్ బ్యాలెన్స్ ఉండటం కూడా ముఖ్యమైన నిబంధనగా ఉంది.

1. 5 ఏళ్ల వీసాతో ఎన్నిసార్లు దుబాయ్ వెళ్లొచ్చు?

ఇది మల్టిపుల్-ఎంట్రీ టూరిస్ట్ వీసా. అంటే వీసా చెల్లుబాటులో ఉన్న ఐదేళ్ల కాలంలో పలుమార్లు ఖూజులోకి ప్రవేశించి బయటకు రావచ్చు. ప్రతి ప్రయాణానికి ప్రత్యేకంగా కొత్త టూరిస్ట్ వీసా తీసుకోవాల్సిన అవసరం ఉండదు.

2. ఒక్కసారి దుబాయ్‌లో ఎంతకాలం ఉండొచ్చు?

ఈ వీసాతో ఒక్కో సందర్భనలో 90 రోజుల వరకు ఖూజులో ఉండే అవకాశం ఉంటుంది. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం అవసరమైన సందర్భంలో మరో 90 రోజుల వరకు పొడిగించే అవకాశం కూడా ఉంటుంది. అయితే మొత్తం బసకు వర్తించే ఇమ్మిగ్రేషన్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.

3. ఏడాదిలో గరిష్ఠంగా 180 రోజుల పరిమితి

5 ఏళ్ల వీసా ఉన్నంత మాత్రాన ఏడాది మొత్తం ఖూజులో ఉండే అవకాశం ఉండదు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఒక సంవత్సరంలో గరిష్ఠంగా 180 రోజులు మాత్రమే ఖూజులో ఉండేందుకు అనుమతి ఉంటుంది.

4. వీసాకు కావాల్సిన ముఖ్యమైన పత్రాలు ఇవే

దరఖాస్తు చేసుకునే సమయంలో సాధారణంగా ఈ పత్రాలు అవసరం:

కనీసం 6 నెలల చెల్లుబాటు ఉన్న పాస్‌పోర్ట్

పాస్‌పోర్ట్ సైజు ఫొటో

గత 6 నెలల బ్యాంక్ స్టేట్‌మెంట్

కనీసం 4,000 ఖూణ సమానమైన బ్యాంక్ బ్యాలెన్స్‌కు సంబంధించిన ఆధారం

UAEలో చెల్లుబాటు అయ్యే ఆరోగ్య బీమా

రిటర్న్/రౌండ్-ట్రిప్ విమాన టికెట్

GDRFA Dubai అధికారిక సేవా పేజీ కూడా ఫొటో, 6 నెలల చెల్లుబాటు ఉన్న పాస్‌పోర్ట్ కాపీ, 6 నెలల బ్యాంక్ స్టేట్‌మెంట్, ఆరోగ్య బీమా, రౌండ్-ట్రిప్ టికెట్‌ను అవసరమైన పత్రాలుగా పేర్కొంటోంది.

5. వీసా ఫీజు ఎంత?

మీరు ఇచ్చిన వెబ్‌స్టోరీలో మొత్తం ఖర్చును ూూజణ 3,713గా పేర్కొన్నారు. అందులో ూూజణ 3,000 రిఫండబుల్ సెక్యూరిటీ డిపాజిట్‌గా, ూూజణ 713 వీసా సంబంధిత ఫీజుగా వివరించారు. అయితే ఫీజులు, డిపాజిట్లు లేదా అదనపు ఛార్జీలు మారే అవకాశం ఉన్నందున దరఖాస్తు చేసే సమయంలో అధికారిక GDRFA పోర్టల్‌లో చూపించే తాజా మొత్తాన్నే పరిగణనలోకి తీసుకోవాలి.

6. ఎక్కడ దరఖాస్తు చేయాలి?

దుబాయ్ 5 ఏళ్ల మల్టిపుల్-ఎంట్రీ టూరిస్ట్ వీసా కోసం GDRFA Dubai అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేయవచ్చు. అధికారిక సేవలో 5-year multiple-entry tourist visa ప్రత్యేకంగా అందుబాటులో ఉంది.

దరఖాస్తు ప్రక్రియలో ఖాతా సృష్టించి సంబంధిత 5 ౯ముతీ ూశీబతీఅంఎ జుఙతీఎ ూవతీఎఙ్ సేవను ఎంచుకుని, అవసరమైన వివరాలు నమోదు చేసి పత్రాలను అప్‌లోడ్ చేసి ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

7. తరచూ దుబాయ్ వెళ్లేవారికి ఉపయోగకరమా?

దుబాయ్‌కు సంవత్సరంలో పలుమార్లు వెళ్లే పర్యాటకులకు ఈ వీసా సౌకర్యంగా ఉండొచ్చు. ప్రతి ట్రిప్‌కు కొత్త వీసా కోసం దరఖాస్తు చేయాల్సిన అవసరం లేకపోవడం ప్రధాన ప్రయోజనం.

అయితే 5 ఏళ్ల వీసా ఉన్నప్పటికీ ఖూజులో పని చేయడానికి లేదా శాశ్వతంగా నివసించడానికి ఇది రెసిడెన్స్ వీసా కాదని గుర్తుంచుకోవాలి.

# ఏపీ రైల్వేకు బిగ్ బూస్ట్..! విశాఖ విజయవాడ మీదుగా 4 లేన్ల రైల్వే నెట్‌వర్క్



కేంద్ర కేబినెట్ రైల్వే రంగానికి బిగ్ బూస్ట్ అందించింది. విశాఖపట్నం, విజయవాడ, గుంతకల్, రేణిగుంట మీదుగా నాలుగు లేన్ల రైల్వే నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఇది హౌరా-చెన్నై, ముంబై-చెన్నై కారిడార్లలో సామర్థ్యాన్ని పెంచుతుంది. ప్రయాణికులు, సరుకు రవాణాకు మరింత సౌకర్యాన్ని అందించి, ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక ప్రగతికి దోహదపడుతుంది. న్యూఢిల్లీ: బుధవారం (సెప్టెంబర్ 09) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిని కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సమావేశంలో రైల్వే రంగానికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలోని ప్రధాన రైల్వే మార్గాలను మరింత ఆధునీకరించడంతో పాటు రవాణా సామర్థ్యాన్ని పెంచే దిశగా పలు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా ఏడు కీలక రైల్వే కారిడార్లలో నాలుగు లేన్ల నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ నిర్ణయంతో దక్షిణ భారత రైల్వే నెట్‌వర్క్‌కు భారీ ప్రయోజనం కలగనుంది. ముఖ్యంగా హౌరా--చెన్నై రైల్వే కారిడార్‌లో భాగంగా విశాఖపట్నం, విజయవాడ మీదుగా నాలుగు లేన్ల రైల్వే నెట్‌వర్క్ అభివృద్ధి చేయనున్నారు. ఈ విస్తరణతో ఈ మార్గంలో రైళ్ల రాకపోకల సామర్థ్యం పెరగడంతో పాటు ప్రయాణికులు, సరుకు రవాణాకు మరింత సౌకర్యం కలిగే అవకాశం ఉంది. అదేవిధంగా ముంబై--చెన్నై రైల్వే కారిడార్‌లో భాగంగా గుంతకల్లు, రేణిగుంట మీదుగా నాలుగు లేన్ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ మార్గం దేశంలోని పశ్చిమ, దక్షిణ ప్రాంతాలను అనుసంధానించే కీలక రైల్వే మార్గాల్లో ఒకటిగా ఉంది. నాలుగు లేన్ల విస్తరణ పూర్తయితే రైళ్ల వేగం, మార్గ సామర్థ్యం, సరుకు రవాణా సామర్థ్యం మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం అనేక ప్రధాన రైల్వే మార్గాల్లో ట్రాఫిక్ పెరుగుతున్న నేపథ్యంలో అదనపు లైన్ల నిర్మాణం ద్వారా రైళ్ల రాకపోకలకు ఎదురయ్యే సమస్యలను తగ్గించడమే కేంద్రం లక్ష్యంగా కనిపిస్తోంది. ముఖ్యంగా పారిశ్రామిక, వాణిజ్య ప్రాంతాలను ప్రధాన పోర్టులు, నగరాలతో అనుసంధానించడంలో ఈ కారిడార్లు కీలకంగా మారనున్నాయి. కేంద్ర కేబినెట్ నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్ మీదుగా వెళ్లే కీలక రైల్వే మార్గాలకు మరింత ప్రాధాన్యం లభించనుంది. విశాఖపట్నం, విజయవాడ, గుంతకల్లు, రేణిగుంట వంటి ప్రధాన రైల్వే జంక్షన్ల మీదుగా నాలుగు లేన్ల నెట్‌వర్క్ అభివృద్ధి చెందితే భవిష్యత్‌లో పెరగనున్న ప్రయాణికుల, సరుకు రవాణా అవసరాలను తీర్చేందుకు ఇది ఉపయోగపడనుంది. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గ సమావేశంలో రైల్వే రంగానికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. దేశంలో అధిక రద్దీ ఉన్న ఏడు కీలక రైల్వే కారిడార్లను నాలుగు లేన్లు, నాలుగు ట్రాక్‌లకు విస్తరించే ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. ముఖ్యంగా కోల్‌కతా -- ఢిల్లీ, చెన్నై--కోల్‌కతా, ఢిల్లీ--ముంబై, ముంబై--చెన్నై, బిలాస్‌పూర్--కట్నీ వంటి కీలక మార్గాల్లో రైల్వే సామర్థ్యాన్ని పెంచనున్నారు. ముంబై--హౌరా హై డెన్సిటీ నెట్‌వర్క్‌లో భాగంగా ఖరగ్‌పూర్--ఝూర్సుగూడ మధ్య 367 కిలోమీటర్ల నాలుగో లైన్‌కు రూ.6,528 కోట్లతో ఆమోదం తెలిపినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే అరకున్నం--రేణిగుంట మధ్య మూడో, నాలుగో లైన్ల నిర్మాణానికి కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఒక్కో లైన్ 77 కిలోమీటర్ల పొడవుతో ఉండగా, ఈ ప్రాజెక్టుకు రూ.1,936 కోట్లు ఖర్చు కానుంది. దేశంలోని సుమారు 11,000 కిలోమీటర్ల హై డెన్సిటీ రైల్వే కారిడార్లు దాదాపు 40 శాతం రైల్వే ట్రాఫిక్‌ను నిర్వహిస్తున్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. ఇప్పటికే 2,000 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయని, మరో 5,000 కిలోమీటర్ల పనులు పురోగతిలో లేదా ఆమోద దశలో ఉన్నాయని చెప్పారు. ఈ ప్రాజెక్టుల ద్వారా పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని 14 జిల్లాల్లో సుమారు 656 కిలోమీటర్ల మేర రైల్వే నెట్‌వర్క్ విస్తరించనుంది. 4,790 గ్రామాలకు చెందిన సుమారు 56 లక్షల మందికి మెరుగైన రైలు కనెక్టివిటీ లభించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేంద్రం వెల్లడించింది.

# ఆస్తి మొత్తం కుమారుడి పేరుపై రాస్తే.. కూతురికి వాటా ఉండనట్లేనా..? ఈ రూల్స్ చాలామందికి తెలియదు



ఆస్తి పంకాల విషయంలో వారసుల వద్ద వివాదాలు జరగడం సాధారణం. ఇటీవల ఎక్కడ చూసినా ఇలాంటివి చోటుచేసుకుంటూనే ఉన్నాయి. ఆస్తి కోసం సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగేవారు కూడా ఉన్నారు. దీనికి కారణం చట్టం గురించి స్పష్టంగా తెలుసుకోకపోవడమేనని చెప్పవచ్చు. ఆస్తి పంపకాల విషయంలో తరచుగా భారతీయుల కుటుంబాల్లో గొడవలు జరుగుతుంటాయి. ఆస్తుల కోసం కొట్టుకోవడం, చంపుకోవడం లాంటివి చూస్తూ ఉంటాం. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముడు, అన్నాతమ్ముళ్ల మధ్య వివాదాలు చోటుచేసుకోవడం, కోర్టుల వరకు వెళ్లడం సాధారణంగా జరుగుతూ ఉంటాయి. భారత చట్టాల ప్రకారం తల్లిదండ్రుల ఆస్తిలో పురుషులతో సమానంగా మహిళలకు కూడా సమాన హక్కు ఉంటుంది. అయితే కుమారుడికి ఎక్కువ ఆస్తులు అప్పగించడం వల్ల వివాదాలు చెలరేగుతూ ఉంటాయి. కుమారుడు పేరు మీదనే తల్లిదండ్రులు మొత్తం ఆస్తి రాస్తే కూతురికి వాటా దక్కుతుందా..? లేదా? పెళ్లయిన తర్వాత కూడా కూతురు తన వాటా అడగవచ్చా? పూర్వీకుల ఆస్తిలో కూడా సమాన వాటా ఉంటుందా..? అనేది చాలామందికి తెలియదు. ఈ విషయాల గురించి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

ఈ ఆస్తిని ఎవరికైనా అప్పగించవచ్చు..

పూర్వీకుల నుంచి వచ్చిన ఆస్తి కాకుండా తమ కష్టార్జితంతో సంపాదించుకున్న ఆస్తిని తల్లిదండ్రులు తమ ఇష్టానుసారం ఎవరికైనా రాసుకోవచ్చు. తమ సొంత కష్టంతో సంపాదించుకున్నారు కాబట్టి దీనిపై పూర్తి హక్కు తల్లిదండ్రులకు ఉంటుంది. దీంతో ఈ ఆస్తిని తమకు నచ్చినవారికి ఇచ్చుకోవచ్చు. కేవలం కుమారుడికి మాత్రమే తమ స్వార్జిత ఆస్తిని తల్లిదండ్రులు ఇవ్వాలనుకుంటే.. దీనిపై కూతురికి ఎలాంటి హక్కు ఉండదు. తమ ఆస్తిని తల్లిదండ్రులు గిఫ్ట్ డీడ్ లేదా వీలునామా ద్వారా కుమారుడికి మొత్తం అప్పగించవచ్చు. ఇలాంటి సమయంలో కుమార్తెలు ఏం చేయడానికి వీలుండదు.

పూర్వీకుల ఆస్తిలో కూతురికి వాటా..?

తల్లిదండ్రులు తమ కష్టార్జితంగా కాకుండా పూర్వీకుల నుంచి వారసత్వంగా ఆస్తి వస్తే రూల్స్ మరోలా ఉంటాయి. ఇలాంటి ఆస్తిలో కుమారుడితో పాటు కుమార్తెకు కూడా సమాన వాటా అనేది ఉంటుంది. కూతురికి పెళ్లి అయినా సరే పూర్వీకుల నుంచి వచ్చిన ఆస్తిలో సగ భాగం పొందే హక్కు ఉంటుంది. ఇలాంటి ఆస్తిని తల్లిదండ్రులు కుమారుడి పేరుపై మొత్తం రాస్తే.. కూతురు కోర్టులను ఆశ్రయించి పొందే స్వేచ్ఛ ఉంటుంది. ఒకవేళ తల్లిదండ్రులు సొంతగా సంపాదించుకున్న ఆస్తికి సంబంధించి వీలునామా రాయకుండా మరణిస్తే.. ఆ ఆస్తిలో కుమార్తెకు కూడా సమాన వాటా లభిస్తుంది.

# 22 నెలల్లో 20 టన్నులు కుప్పలు తెప్పలుగా బంగారం కొంటున్న చైనా డ్రాగన్ అసలు ప్లాన్ ఇదేనా!



డ్రాగన్ కంట్రీ చైనా వరుసగా 22 నెలలుగా ఆగకుండా టన్నుల కొద్దీ బంగారాన్ని కొనుగోలు చేస్తూ ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తోంది. గత నెలలోనే ఏకంగా 20 టన్నుల పసిడిని తన అధికారిక నిల్వల్లో చేర్చుకుంది. ఇప్పటికే బంగారం ధరలు ఆకాశాన్నంటున్నాయని ఓ వైపు జనాలు గగ్గోలు పెడుతుంటే.. చైనా మాత్రం ఇంతాల ఎందుకు కొంటోంది తెలియాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే. బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని.. యవత్ ప్రపంచ గగ్గోలు పెడుతుంటే.. చైనా మాత్రం భారీ మొత్తంలో బంగారం కొనుగోలు చేస్తుంది. గడిచిన 22 నెలలుగా ఏకంగా 20 టన్నుల బంగారం కొనుగోలు చేసింది. దీంతో ఎందుకు చైనా ఇప్పుడు ఇంత బంగారం కొంటోందన్న చర్చ అంతర్జాతీయంగా మొదలైంది. ఇది ఏదో ఒక్క నెల తీసుకున్న నిర్ణయం ఎంతమాత్రం కాదు. రాబోయే దశాబ్ద కాలం కోసం పక్కా వ్యూహంతో ఆ దేశ కేంద్ర బ్యాంకు భారీ ప్రణాళికను అమలు చేస్తోందట. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వస్తున్న మార్పులను ముందే పసిగట్టి తన ఖజానాను పటిష్టం చేసుకుంటోంది. గత నెలలో చైనా కొన్న 6.5 లక్షల ఔన్సుల బంగారం.. 2023 అక్టోబర్ తర్వాత నమోదైన అత్యధిక కొనుగోలుగా రికార్డుల్లోకెక్కింది. దీంతో ఆ దేశం వద్ద ఉన్న మొత్తం అధికారిక బంగారం నిల్వలు 7.67 కోట్ల ఔన్సులకు చేరాయి. సాధారణంగా ధరలు ఎక్కువగా ఉన్నప్పుడు ఎవరైనా ఆగుతారు. కానీ చైనా మాత్రం దూకుడు కొనసాగిస్తూనే ఉంది. అమెరికా డాలర్ ఆధిపత్యం క్రమంగా తగ్గుతుండటమే ఈ పరిణామాలకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. గతంలో ప్రపంచ దేశాల విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో డాలర్ వాటా 72 శాతం ఉండేది. ఇప్పుడది దాదాపు 55 శాతానికి పడిపోయింది. డాలర్ క్రమంగా తన పట్టు కోల్పోతుండటంతో ఇతర దేశాలు కూడా ప్రత్యామ్నాయాల వైపు వేగంగా దృష్టి పెడుతున్నాయి. మార్కెట్ విలువ పరంగా చూస్తే 1990 తర్వాత అమెరికా ప్రభుత్వ బాండ్లను దాటి బంగారం మొదటి స్థానానికి చేరింది. భద్రత కోసం డాలర్ ఆస్తులపై ఆధారపడటం కంటే పసిడిని నిల్వ చేసుకోవడమే మేలని సెంట్రల్ బ్యాంకులు భావిస్తున్నాయి. ప్రపంచ స్వర్ణ మండలి నిర్వహించిన సర్వేలోనూ ఆసక్తికర అంశాలు వెలుగుచూశాయి. సంక్షోభ సమయాల్లో రక్షణ కవచంలా పనిచేస్తుందనే నమ్మకంతో 90 శాతం బ్యాంకులు బంగారానికే జై కొడుతున్నాయి. ఇంకో ఏడాదిలో తమ వద్ద ఉన్న పసిడి నిల్వలను మరింత పెంచుకుంటామని 45 శాతం కేంద్ర బ్యాంకులు స్పష్టం చేశాయి. ఇది కేవలం భయంతో చేస్తున్న పని కాదు. ఒక నిర్దిష్టమైన విధానం ప్రకారం జరుగుతున్న వ్యవహారంగా ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఏవైనా ఆంక్షలు ఎదురైనా, ఆర్థిక మార్కెట్లు కుదేలైనా చిక్కులు లేకుండా ఉండేందుకే ఈ నిర్ణయాలు తీసుకుంటున్నారు. అమెరికా డాలర్ అంతర్జాతీయ వాణిజ్యంలో ఇప్పటికీ కీలకంగా ఉన్న మాట వాస్తవమే. అయితే రిజర్వుల విషయంలో మాత్రం పసిడికి ఆదరణ నానాటికీ విస్తరిస్తోంది.

# లక్ష్మణఫలం.. ఇలాంటి ఎన్నో రోగాలను నయం చేసే రామబాణం..!



బాగా అలసిపోయినవారు లక్ష్మణ ఫలం తింటే వెంటనే శక్తిని పుంజుకుంటారు. ఈ పండులో బి విటమిన్లు ఉంటాయి. ఇవి శక్తి ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో యాక్టివ్‌గా మారుతారు. లక్ష్మణ ఫలంలో కాల్షియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా మారుస్తాయి. దీంతో ఆసీతాఫలం, రామాఫలం లాగే లక్ష్మణ ఫలం కూడా ఉంటుంది. దీనిని ఇంగ్లీష్‌లో ఆనోనా మ్యూరికాటా అని అంటారు. లక్ష్మణ ఫలంలో 12 రకాల క్యాన్సర్ కారక కణాలను నిర్మూలించే ఔషధగుణాలు ఉన్నట్లు పలువురు ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. లక్ష్మణఫల చెట్టు బెరడు, ఆకులు, విత్తనాలను ఆయుర్వేద వైద్య తయారీలో వాడుతున్నారు. ఈ పండు తరచూ తినటం వల్ల కడుపులో పురుగులను హరిస్తుంది. విష జ్వరాలను తగ్గించుటకు లక్ష్మణ ఫలాలు బాగా ఉపయోగపడతాయి. లక్ష్మణ ఫలం ఆకులతో తలలో పేలను నివారించేందుకు కూడా ఉపయోగిస్తారు. ఇందుకోస లక్షణ ఫలం ఆకులను ముద్దగా చేసి తలకు పట్టించుకుని బాగా మర్దన చేసుకోవడం జరుగుతోంది. పార్శ్వపు నొప్పి, మధుమేహం, మూత్రకోశ వ్యాధుల చికిత్సలో కూడా లక్ష్మణఫలాన్ని వాడుతున్నారు. బాలింతల్లో పాలు వృద్ధి చెందడానికి కూడా లక్ష్మణఫలం తగిన ఫలితాన్ని ఇస్తుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ పండ్ల గింజలను పొడిచేసి నీళ్ళలో కలిపి రాసుకుంటే కండరాల నొప్పులు తగ్గుతాయని వినికిడి. విటమిన్ సి, విటమిన్ బీ1, విటమిన్ బీ2 పుష్కలంగా ఈ ఫలాల్లో లభిస్తుందని పలువురి వైద్యుల అభిప్రాయం. ఇంకా.. ఈ పండులో విటమిన్ సీ, విటమిన్ బీ1, విటమిన్ బీ2.. పుష్కలంగా లభిస్తాయట. కండరాల నొప్పి తగ్గడానికి, బాలింతల్లో పాల వృద్ధికి, పార్శ్వపు నొప్పి, షుగర్, మూత్రకోశ వ్యాధుల చికిత్సలోనూ లక్ష్మణఫలాన్ని ఉపయోగిస్తారట. విటమిన్ సి, విటమిన్ బీ1, విటమిన్ బీ2 పుష్కలంగా ఈ ఫలాల్లో లభిస్తుందని పలువురి వైద్యుల అభిప్రాయం.

### నేరేడు పండ్లు, గింజలు తింటే..

# దెబ్బకు షుగర్ కంట్రోల్!



ఆపిల్, నారింజ, అరటి పండ్లు తప్ప మరే ఇతర పండ్లను ఏడాదంతా దొరకవు. ముఖ్యంగా మన దేశంలో పండే సీజనల్ పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అటువంటి వాటిల్లో నేరేడు పండ్లు ముఖ్యమైనవి. వీటిల్లో విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ప్రతి సీజన్‌లో ఆయా కాలాల్లో వచ్చే సీజనల్ పండ్లు మార్కెట్లో దర్శనమిస్తూ ఉంటాయి. అవి ఆయా ప్రత్యేక సీజన్‌లోనే దొరకుతాయి. అంతేగానీ మానకు కావలసినప్పుడు అవి దొరకవు. కాబట్టి ఏడాది పొడవునా దొరకని సీజనల్ పండ్లను ఎక్కువగా తినడం వల్ల పలు ఆరోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆపిల్, నారింజ, అరటి పండ్లు తప్ప మరే ఇతర పండ్లను ఏడాదంతా దొరకవు. ముఖ్యంగా మన దేశంలో పండే సీజనల్ పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అటువంటి వాటిల్లో నేరేడు పండ్లు ముఖ్యమైనవి. వీటిల్లో విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం.. నేరేడు పండు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. నేరేడు పండులో విటమిన్ సి, బి12, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఖనిజాలు, ఫైబర్‌కు ఇవి మూలం. అందువల్ల ఆహారంలో క్రమం తప్పకుండా చేర్చుకోవడం వల్ల మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు చెబతున్నారు.

**నేరేడు పండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..**

నేరేడు పండ్లు శరీరానికి చల్లదనాన్ని అందిస్తుంది. ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. నేరేడు పండ్లలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. నేరేడు పండ్లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఈ పండ్లలో ఆంథోసైనిన్లు ఉంటాయి. ఇవి శరీరంలోని కణాలకు చాలా మంచివని నిపుణులు అంటున్నారు. ఈ పండ్లలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్త పరిమాణాన్ని పెంచడంలో సహాయపడుతుంది. తద్వారా రక్తహీనతను తొలగిస్తుంది. నేరేడు పండ్లలో కేలరీలు చాలా తక్కువగా ఉండటం వల్ల, బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇవి సహాయపడతాయి. ఎందుకంటే ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఫలితంగా, దీనిని తిన్న తర్వాత కడుపు నిండినట్లు అనిపిస్తుంది. ఇది అతిగా తినే అలవాటును నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఆరోగ్యకరమైన వ్యక్తి రోజులో దాదాపు 200 గ్రాముల వరకు నేరేడు పండ్లు తినవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# పట్టు చీర కొనే ఆలోచనలో ఉన్నారా..? అయితే ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..!



పట్టు చీర కొనే ఆలోచనలో ఉన్నారా..? అయితే ఈ 5 విషయాలు తప్పక గమనించండి..! బెనారస్ లేదా కాంచీపురం.. ఏ పట్టు చీర కొనేటప్పుడైనా కొన్ని ముఖ్యమైన విషయాలు గమనించకపోతే మోసపోవచ్చు. మంచి నాణ్యమైన చీర ఎంచుకోవాలంటే ముందుగా వాటికి సంబంధించి పూర్తి వివరాలను తెలుసుకోవాలి. ఒక పట్టు చీర నాణ్యత అది నేసిన పట్టు నూలుపై ఆధారపడి ఉంటుంది. అసలైన బెనారస్ చీరలు మల్బెర్రీ సిల్క్ అనే స్వచ్ఛమైన పట్టు నూలుతో చేస్తారు. ఈ నూలు మృదువుగా, మెరిసేలా ఉంటుంది. దీనికి ప్రత్యేక మెరుపు కనిపిస్తుంది. నిజమైన పట్టును గుర్తించడానికి సిల్క్ మార్క్ అనే అధికారిక గుర్తింపు చూసుకోవడం మంచిది. బెనారస్ చీరల ప్రత్యేకత వాటిలోని చక్కటి జరీ డిజైన్. ఇది సాధారణంగా బంగారం లేదా వెండి పూతలు వేసిన దారంపై నేసి ఉంటుంది. నిజమైన జరీ ఉన్న చీరలలో వెండి మీద బంగారు పూత ఉంటుంది. కొన్నిసార్లు రాగి దారంపై పూత వేస్తారు. అయితే తక్కువ ధరల్లో దొరికే చీరలలో నకిలీ జరీ వాడతారు. చీరను వెనుకకు తిప్పి చూడండి. ముందు భాగంలో ఉన్న డిజైన్ అలాగే వెనుకవైపు కనిపిస్తే అది చేతితో నేసిన హ్యాండ్ లూమ్ చీర అవుతుంది.

బెనారస్ చీరలు చాలా ప్రత్యేకమైన చేతితో నేసే పద్ధతితో తయారు చేస్తారు. మెషీన్ పనిలా కాకుండా చేతి పని వల్ల కొద్దిగా తేడా కనిపిస్తుంది. ఇది అసలైనదని చెబుతుంది. ఈ చీరలలో జాలా లేదా జాక్వర్డ్ అనే ప్రత్యేక పద్ధతిని ఉపయోగించి ముఖ్య భాగాల్లో అంచులపై అందమైన డిజైన్లు నేసి ఉంటాయి. స్వచ్ఛమైన పట్టు మెరిసే జరీ వాడటం వల్ల ఈ చీరలు ఇతర పట్టు చీరల కంటే కొంచెం బరువుగా కనిపిస్తాయి. మీ చేతిలో చీరను పట్టుకుని చూసినప్పుడు బరువుగా అనిపిస్తే అది నాణ్యమైన పట్టు చీరే. తక్కువ నాణ్యత ఉన్న చీరలు మృదువుగా, వదులుగా ఉంటాయి. బాగా నేసిన చీరలు నాణ్యతలో మంచి విలువ కలిగి ఉంటాయి. ఒక మంచి పట్టు చీరను తయారు చేయడానికి సమయం, నైపుణ్యం ఖరీదైన పదార్థాలు అవసరం. అందుకే అసలైన పట్టు చీరలకు ధర కూడా ఎక్కువగా ఉంటుంది. చాలా తక్కువ ధరకు దొరికే చీరలు సాధారణంగా కలిపిన పట్టు లేదా కృత్రిమ నూలుతో తయారై ఉంటాయి. మీరు ఎంచుకునే చీరకు సిల్క్ మార్క్ సర్టిఫికేట్ ఉండేలా చూసుకోవాలి. చాలా నమ్మకమైన షాపుల నుండి మాత్రమే కొనడం ఉత్తమం. నకిలీ చీరల నుంచి దూరంగా ఉండటానికి ఇది మంచి మార్గం. ఈ సూచనలు గుర్తుంచుకుంటే.. మీరు అసలైన, నాణ్యమైన, అందమైన పట్టు చీరను సులభంగా ఎంచుకోగలరు.పట్టు చీర కొనే ఆలోచనలో ఉన్నారా..? అయితే ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..! పట్టు చీర కొనే ఆలోచనలో ఉన్నారా..? అయితే ఈ 5 విషయాలు తప్పక గమనించండి..! బెనారస్ లేదా కాంచీపురం.. ఏ పట్టు చీర కొనేటప్పుడైనా కొన్ని ముఖ్యమైన విషయాలు గమనించకపోతే మోసపోవచ్చు. మంచి నాణ్యమైన చీర ఎంచుకోవాలంటే ముందుగా వాటికి సంబంధించి పూర్తి వివరాలను తెలుసుకోవాలి.

# 200 డిగ్రీల వేడి నీళ్ల నది.. దిగితే అంతే సంగతులు.. ఎక్కడ ఉందంటే.?











ప్రకృతి మనిషికి ఇచ్చిన గొప్ప వరం నదులు. ప్రపంచ వ్యాప్తంగా చిన్న పెద్ద అనేక నదులున్నాయి. నదుల ఒడ్డున అనేక ప్రఖ్యాత నగరాలు . ప్రముఖ క్షేత్రాలు వెలిశాయి. ఎక్కడ నీరు సమృద్ధిగా లభిస్తుందో.. అక్కడ నాగరికత వెల్లువిరుస్తుందనేది అందరికీ తెలిసిన విషయమే.. ఇక నదులు.. వాటి సోయగాలు మనిషికి ఎప్పుడు ఆనందం కలిగిస్తాయి. కెనడా ప్రపంచంలోనే అత్యంధికంగా నదులు కలిగిన దేశంగా గుర్తింపు పొందింది. కానీ అన్ని నదుల విశిష్టతలను తలదాన్నెలా ఒక నది విశిష్టతను కలిగి ఉంది.. ఆ నదిలో నీరు 24 గంటలూ మరుగుతూనే ఉంటుంది. ఈ బాయిలింగ్ నది ఎక్కడ ఉన్నదో తెలుసా! అమెరికాలో అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయాకు ప్రాంతంలో ఒక విచిత్రమైన నదిని కనుగొన్నారు శాస్త్రవేత్తలు. కెనడా ప్రపంచంలోనే అత్యంధికంగా నదులు కలిగిన దేశంగా గుర్తింపు పొందింది. కానీ అన్ని నదుల విశిష్టతలను తలదాన్నెలా ఒక నది విశిష్టతను కలిగి ఉంది.. ఆ నదిలో నీరు 24 గంటలూ మరుగుతూనే ఉంటుంది. ఈ బాయిలింగ్ నది ఎక్కడ ఉన్నదో తెలుసా%ొ%! అమెరికాలో%ొ% అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయాకు ప్రాంతంలో ఒక విచిత్రమైన నదిని కనుగొన్నారు శాస్త్రవేత్తలు.

అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయా ప్రాంతంలో సముద్ర తీరంలో ఒక విచిత్ర నది ఉంది. ఆ నది నీరు 24 గంటలు వేడిగానే ఉంటుంది. అందుకనే ఈ నదిని "బాయిలింగ్ రివర్" అని అంటారు. ఈ నది అడవి మధ్యన ఉంటుంది.. అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయా ప్రాంతంలో సముద్ర తీరంలో ఒక విచిత్ర నది ఉంది. ఆ నది నీరు 24 గంటలు వేడిగానే ఉంటుంది. అందుకనే ఈ నదిని "బాయిలింగ్ రివర్" అని అంటారు. ఈ నది అడవి మధ్యన ఉంటుంది..

అయినా నీరు 200 డిగ్రీల ఉష్ణోగ్రతతో నిత్యం మరిగిపోతూంటుంది. ఈ నదిని 2011 లో కనుగొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద థర్మల్ నది దాదాపు నాలుగు మైళ్ళ వరకు వేడిగా ప్రవహిస్తుంది. దాని వెడల్పు వద్ద 80 అడుగులు లోతు వద్ద 16 అడుగులు ఉంటుందని శాస్త్రజ్ఞులు చెప్పారు. అయినా నీరు 200 డిగ్రీల ఉష్ణోగ్రతతో నిత్యం మరిగిపోతూంటుంది. ఈ నదిని 2011 లో కనుగొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద థర్మల్ నది దాదాపు నాలుగు మైళ్ళ వరకు వేడిగా ప్రవహిస్తుంది. దాని వెడల్పు వద్ద 80 అడుగులు లోతు వద్ద 16 అడుగులు ఉంటుందని శాస్త్రజ్ఞులు చెప్పారు.

ఈ నదిలో నీరు ఏ కాలమైన వేడిగా ఉంటుందని.. ఏ జంతువు ఈ నీటిలో పడినా బతకడం కష్టం అని అంటున్నారు. ఈ నదిలో నీటితో వంట కూడా చేసుకోవచ్చుట.. ఇలా నీరు ఇంతవేడిగా ఉండడానికి కారణం బహుశా నది అడుగున అగ్ని పర్వతం ఉండి ఉంటుంది అని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఈ నదిలో నీరు ఏ కాలమైన వేడిగా ఉంటుందని.. ఏ జంతువు ఈ నీటిలో పడినా బతకడం కష్టం అని అంటున్నారు. ఈ నదిలో నీటితో వంట కూడా చేసుకోవచ్చుట.. ఇలా నీరు ఇంతవేడిగా ఉండడానికి కారణం బహుశా నది అడుగున అగ్ని పర్వతం ఉండి ఉంటుంది అని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

ఏది ఏమైనా ప్రకృతిపై మనిషి పై చేయి సాధించాను అని భావించినప్పుడల్లా.. ఇదిగో ఈ వింత చూడు.. అని మనిషికి ప్రకృతి సవాల్ విసురుతూనే ఉంటుంది అని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. మీరు 'పెరు' వెళ్తే మాత్రం దీన్ని కచ్చితంగా సందర్శించండి. ఏది ఏమైనా ప్రకృతిపై మనిషి పై చేయి సాధించాను అని భావించినప్పుడల్లా.. ఇదిగో ఈ వింత చూడు.. అని మనిషికి ప్రకృతి సవాల్ విసురుతూనే ఉంటుంది అని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. మీరు 'పెరు' వెళ్తే మాత్రం దీన్ని కచ్చితంగా సందర్శించండి.

# మన దేశంలో ప్రకృతి అందాల మధ్య యోగా సాధనకు బెస్ట్ ప్లేసెస్ ఇవే..

















ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటారు. కనుక మీరు కూడా మొదటిసారి యోగా సాధన చేయబోతున్నా లేదా క్రమం తప్పకుండా చేయబోతున్నా.. ఈ రోజు భారతదేశంలోని కొన్ని ప్రశాంతమైన , సహజ సౌందర్య ప్రదేశాల గురించి తెలుసుకుందాం.. ఈ ప్రదేశాల్లో యోగా చేయడం ద్వారా శాంతిని పొందుతారు. అంతేకాదు శరీరానికి కూడా మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. యోగా ప్రియుల కోసం భారతదేశంలో చాలా అందమైన ప్రదేశాలు ఉన్నాయి. వాటిని అన్వేషించి అక్కడ యోగా సాధన చేయవచ్చు. ఇక్కడ యోగా కూడా నేర్చుకోవచ్చు. అంతేకాదు బిజీ జీవితం నుంచి కొంత సమయం కేటాయించి అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున అనేక యోగాసనాలను సాధన చేయవచ్చు. యోగా సాధన మీ శరీరానికి కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. భారతదేశంలో సందర్శించడానికి చాలా ప్రదేశాలు ఉన్నాయి. ఇక్కడ సహజ సౌందర్యాన్ని చూడవచ్చు. అంతేకాదు ఈ ప్రదేశాలు సాహస కార్యక్రమాలకు ఎంతో ప్రసిద్ధి చెందాయి. ఇంట్లో లేదా దగ్గర్లోని పార్కులో యోగా చేయడం ఎవరికైనా విసుగు తెప్పిస్తే.. ఈ యోగా దినోత్సవం రోజున భారతదేశంలోని కొన్ని అందమైన ప్రదేశాలను సందర్శించవచ్చు. పర్వతాలు, చుట్టూ ఉన్న పచ్చదనం అందమైన దృశ్యాలను చూడటంతో పాటు మీరు యోగా చేయగల ప్రదేశాలను ఎంచుకుని ఈ ప్రదేశాలను అన్వేషించవచ్చు.

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారు. ఎందుకంటే 2014 డిసెంబర్ 11న, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలనే ప్రతిపాదనను ఐక్యరాజ్య సమితిలోని 177 మంది సభ్యులు ఆమోదించారు. భారతదేశం చేసిన ఈ ప్రతిపాదనను 90 రోజుల్లో ఆమోదించారు. 2014 సెప్టెంబర్ 27న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో తన ప్రసంగంలో ప్రపంచ సమాజానికి ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారు. ఎందుకంటే 2014 డిసెంబర్ 11న, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలనే ప్రతిపాదనను ఐక్యరాజ్యసమితిలోని 177 మంది సభ్యులు ఆమోదించారు. భారతదేశం చేసిన ఈ ప్రతిపాదనను 90 రోజుల్లో ఆమోదించారు. 2014 సెప్టెంబర్ 27న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో తన ప్రసంగంలో ప్రపంచ సమాజానికి ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

రిషికేశ్, ఉత్తరాఖండ్: రిషికేశ్‌ను యోగా రాజధాని అని పిలుస్తారు. గంగా నది ఒడ్డుకు వెళ్లి ఇక్కడ యోగా చేయవచ్చు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కూడా ఇక్కడ జరుపుకుంటారు. దీనికి దేశ, విదేశాల నుంచి ప్రజలు వస్తారు. రిషికేశ్‌లో యోగా నేర్చుకోవాలనుకుంటే.. ఇక్కడ పరమార్థ నికేతన్, శివానంద్ ఆశ్రమం, సాధన మందిరం, హిమాలయ యోగా ఆశ్రమం వంటి కొన్ని ప్రదేశాలు ఉన్నాయి. రిధర్మశాల, హిమాచల్ ప్రదేశ్: హిమాలయాల ఒడిలో ఉన్న ధర్మశాల యోగాకు సరైన ప్రదేశం. ఇక్కడ ప్రశాంతమైన వాతావరణం ధ్యానానికి ఉత్తమమైనది. ధర్మశాలలోని సహజ సౌందర్యాన్ని ఆరాధించడం వల్ల యోగా ఆనందం మరింత పెరుగుతుంది. ఇక్కడ భాగ్సు యోగా సెంటర్, సిద్ధి యోగా, యూనివర్సల్ యోగా సెంటర్, యోగా ఇండియా వంటి కొన్ని ప్రసిద్ధ యోగా కేంద్రాలు ఉన్నాయి. ఇక్కడ యోగా నేర్చుకోవచ్చు. గోవా: యోగాకు గోవా ఉత్తమైంది. గోవాలోని ప్రకృతి సౌందర్యం, బీచ్‌లు పార్టీలకు మాత్రమే కాదు యోగాకు కూడా ఉత్తమమైనవి. ఇక్కడ యోగా నేర్చుకునే అనేక యోగా కేంద్రాలు ఇక్కడ ఉన్నాయి. త్రిమూర్తి యోగా సెంటర్, లోటస్ నేచర్, కేర్, బాంబూ యోగా రిట్రీట్, హిమాలయన్ యోగా వ్యాలీ వంటి అనేక రిట్రీట్‌లు, యోగా కేంద్రాలు గోవాలో ఉన్నాయి.

గోవా: యోగాకు గోవా ఉత్తమైంది. గోవాలోని ప్రకృతి సౌందర్యం, బీచ్‌లు పార్టీలకు మాత్రమే కాదు యోగాకు కూడా ఉత్తమమైనవి. ఇక్కడ యోగా నేర్చుకునే అనేక యోగా కేంద్రాలు ఇక్కడ ఉన్నాయి. త్రిమూర్తి యోగా సెంటర్, లోటస్ నేచర్, కేర్, బాంబూ యోగా రిట్రీట్, హిమాలయన్ యోగా వ్యాలీ వంటి అనేక రిట్రీట్‌లు, యోగా కేంద్రాలు గోవాలో ఉన్నాయి.

కేరళ: కేరళ దాని సహజ సౌందర్యానికి మాత్రమే కాదు ఆయుర్వేద చికిత్స , యోగాకు కూడా ప్రసిద్ధి చెందింది. యోగా ప్రియులకు ఇంతకంటే ప్రశాంతమైన , అందమైన ప్రదేశం మరొకటి ఉండదు. ఈ నగరంలో శివ ఋషి యోగా, ఏకం యోగ శాల, ??ఋషికేశ్ యోగాపీఠ్ వంటి అనేక యోగా కేంద్రాలు ఉన్నాయి, ఇక్కడ ఎవరైనా సరే ఆసక్తి ఉంటే యోగాలో శిక్షణ పొందవచ్చు.

పాండిచ్చేరి: చేయడానికి ప్రశాంతమైన ప్రదేశం కోసం చూస్తున్నట్లయితే.. తమిళనాడులోని పాండిచ్చేరి నగరం ఉత్తమమైనది. పాండిచ్చేరి ఆశ్రమాలు యోగా, ధ్యానానికి ప్రసిద్ధి చెందాయి. ఇక్కడ అనేక రకాల యోగాసనాలు నేర్పించే అనేక శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. చందు ఆశ్రమం, తిరుమూలర్ యోగా కేంద్రం, ఆనందమయ యోగా కేంద్రంలో ప్రశాంతంగా యోగా చేయవచ్చు.

ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు ఇంట్లో లేదా తోటలో యోగా చేయడానికి బదులుగా భారతదేశంలోని 5 అందమైన ప్రదేశాల్లోని అందమైన దృశ్యాలను చూస్తూ యోగా చేయవచ్చు. రిషికేశ్ నుంచి గోవా వరకు, యోగాను సులభంగా నేర్చుకోగల అనేక యోగా శిక్షణా కేంద్రాలు ప్రతిచోటా ఉన్నాయి.

# ఆరోగ్యానికి ఏది మంచిది..? నిపుణులు ఏం చెబుతున్నారు..?

చికెన్ అంటే చాలా మందికి ఇష్టం. మార్కెట్ లో తక్కువ ధరలో దొరికేది బ్రాయిలర్ చికెన్ అయినా.. ఆరోగ్యపరంగా దీనికి తక్కువ మార్కులే వేయాలి. ఇది త్వరగా పెరిగేలా మందులు వాడుతారు. కానీ మన పాత కాలపు నాటుకోడి మాత్రం ఆరోగ్యానికి చాలా మంచిదని పేరు పొందింది. బ్రాయిలర్ చికెన్ తక్కువ ధరలో దొరుకుతుంది. కానీ ఇది కృత్రిమంగా పెరుగుతుంది. దాని పెంపకం సమయంలో హార్మోన్లు, యాంటీబయాటిక్స్ వంటివి ఎక్కువగా వాడతారు. దీని వల్ల దీన్ని తరచుగా తినేవారికి కొలెస్ట్రాల్ పెరగడం, తక్కువ రోగనిరోధక శక్తి, హార్మోన్లు సమతుల్యం కాకపోవడం, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు వంటి అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. నాటుకోడి సహజంగా పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో స్వేచ్ఛగా తిరుగుతూ పెరిగే ఈ కోడి శరీరానికి శక్తిని ఇస్తుంది. ఇది ఎలాంటి మందులు లేకుండా పెరిగే కోడి. ఆరోగ్యానికి చాలా మంచిది.

నాటుకోడిలో ప్రొటీన్లు అధికం
కొందరికి అవసరమైన తక్కువ కొవ్వు
శరీరం పెరుగుదలకు సాయపడుతుంది
బరువు తగ్గాలనుకునేవారికి ఇది మంచి ఎంపిక
రోగనిరోధక శక్తికి సహాయపడుతుంది

నాటుకోడి మాంసం శరీరానికి అవసరమైన పోషకాలను ఇస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సాయపడుతుంది. అలసట తగ్గించి శక్తినిస్తుంది. ఇంకా జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో ఇది ఉపయోగపడుతుంది. నాటుకోడిలో ఉండే





విటమిన్ డి, కాల్షియం, బీ12 విటమిన్లు వంటి పోషకాల వల్ల

నరాలు బలపడతాయి
ఎముకలు గట్టిగా అవుతాయి
శారీరక శ్రమ తగ్గి శక్తి పెరుగుతుంది
ఆడవారికి, గర్భిణీ స్త్రీలకు నాటుకోడి

నాటుకోడి గుడ్లలో ఉన్న ప్రొటీన్, కాల్షియం గర్భిణీ స్త్రీలకు, వారి కడుపులోని శిశువులకు అవసరమైన పోషకాలను ఇస్తుంది. పురుషుల్లో నరాల బలహీనత, వీర్యం నాణ్యతకు సంబంధించిన సమస్యలను కూడా తగ్గించడంలో ఇది సహాయపడుతుంది నాటుకోడి ఆరోగ్యానికి మంచిదైనా బీపీ లేదా కొలెస్ట్రాల్ ఉన్నవారు ఎక్కువగా తినకూడదు. వేయించి తినడం కన్నా కూరగా చేసుకుని గ్రిల్ చేసిన రూపంలో తినడం మంచిది. ఎక్కువ నూనె వాడితే దాని ఆరోగ్య ప్రయోజనాలు తగ్గిపోతాయి. ధర పరంగా బ్రాయిలర్ చికెన్ చవకైనా, ఆరోగ్యానికి హానికరం కావచ్చు. నాటుకోడి అయితే ఖరీదైనా, సహజమైన శక్తిని, పోషకాలను అందించే గొప్ప ఆహారం. క్రమం తప్పకుండా సరైన పద్ధతిలో తీసుకుంటే శరీరానికి ఆరోగ్యం, శక్తిని అందించే మంచి ఎంపిక ఇది.